ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

బాపట్ల జిల్లా వార్తలు

5

శనివారం 19 అక్టోబరు 2024




- బడుల్లో మెరుగైన పరిశుభ్రతకు ప్రణాళిక
- ప్రత్యేకంగా యాప్, ప్రతి కమిటీకి గుర్తింపు సంఖ్య
- ప్రతి బుధ, శుక్రవారాల్లో కమిటీ సభ్యులు పనుల పరిశీలన
- మరుగుదొడ్ల మరమ్మతులకూ సత్వర పరిష్కారాలు
- గత ప్రభుత్వంలో ఉపాధ్యాయులకు ఆ బాధ్యతపై విమర్శలు



మున్సిపల్ స్కూల్

పారిశుధ్యం.. స్కూల్ మేనేజ్‌మెంట్లకు

8



సందడి లేని అన్నవరం గ్రామం

ఊరే వృద్ధాశ్రమం

8

- ఉద్యోగాల కోసం పిల్లలు వలస
- అక్కడ ఇమడలేక.. ఇక్కడ ఉండలేక
- గ్రామాల్లో ఒంటరిగా పండుటాకులు

పాపం పండుటాకులు.. పలకరించేవారు లేరు. బాగోగులు చూసేవారు లేరు. తిన్నావా అని అడిగేవారు లేరు. కొన్నిళ్లల్లో వృద్ధ జంటలు. మరి కొన్నిళ్లలో ఒంటరి మహిళలు.. ఒంటరి పురుషులు. కావాల్సినంత డబ్బు. సకల సౌకర్యాలు. మంచిమంచి భవనాలు. అన్నీ ఉన్నా.. దిగాలు. ఇదీ గ్రామాల్లోని పరిస్థితి. ఆర్థిక స్తోమత లేకపోయినా పిల్లల్ని బాగాచదవించి.. రెక్కల కష్టంతో అమెరికా పంపి వారు ఉన్నతంగా స్థిరపడేలా చేశారు. దూరతీరాల్లో ఆర్థికంగా ఎదిగిన పిల్లల్ని చూసి సంబరపడ్డారు. అయితే ఇంతవరకు బాగున్నా.. వృద్ధాప్యంలో తమ పరిస్థితి తలచుకుని కన్నీటి పర్యంతమవుతున్నారు. పిల్లల దగ్గరకు వెళ్లి ఉండలేక.. ఇక్కడ ఒంటరిగా ఉండలేక.. అనేకమంది వృద్ధులు సతమతమవుతున్నారు. తమ పిల్లలు గురించి గొప్పలు చెప్పుకున్న వారే.. ఇప్పుడు తమ పరిస్థితి మరెవ్వరికీ రాకుడదని మొక్కుకుంటున్నారు. రెక్కలు వచ్చిన పిల్లలు దూర ప్రాంతాలకు ఎగిరిపోగా వృద్ధులతో నిండిపోయిన ఇళ్లతో పలు పల్లెలు వృద్ధాశ్రమాలను తలపిస్తున్నాయి.



పిల్లల దగ్గర ఉండలేక..

గ్రామానికి చెందిన ఓ వృద్ధురాలు ఒంటరిగా ఉండలేక బెంగళూరులోని కుమారుడి వద్దకు వెళ్లింది. వెళ్లిన రెండ్రోజులు బాగానే ఉంది. ఆ తర్వాత నుంచి కోడలి నస మొదలైంది. ఇల్లు సరిపోవడం లేదని మొఖం నల్లగా పెట్టడంతో ఆమె అక్కడ ఉండలేకపోయింది. దీంతో తిరిగి ఇంటికి చేరుకుంది. కావాలంటే ఇంకో పదివేలు ఎక్కువ పంపుతాను అక్కడే సర్దుకోమని ఆమెకు కుమారుడు చెప్పాడు. అంత వయస్సు వచ్చిన కొడుక్కి అర్థం కానిది ఏమిటంటే ఈ వయసులో అమ్మకి కావలసింది నోట్లు కాదు.. తిన్నావా.. లేదా.. అని ప్రేమతో పలకరించే నోర్లు అని. ఇప్పుడు లంకంత కొంపలో ఆమె ఒక్కతే చరిత్రకు సాక్షిలా ఉంది. ఇదే పరిస్థితి గ్రామానికి చెందిన మరో వృద్ధుడిది. అందరూ మామా అంటారు. ఉన్న ఒక్క కూతురుకి వివాహం చేసేశాడు. వయసు మీదపడినా పిల్లనిచ్చిన దగ్గరకి వెళ్లి ఉండలేకపోతున్నాడు. ఒంటరి బతుకు తప్పడం లేదు మరి. ఇలాంటి పరిస్థితి గ్రామంలోని ప్రతీ గడపలోనూ కనిపిస్తోంది.

గుంటూరు మీదగా శబరిమలకు భారత గౌరవ రైలు

పెళ్లిని అంగీకరించలేదని.. ప్రేమికుల ఆత్మహత్య

- కులాంతర వివాహాన్ని వ్యతిరేకించిన కుటుంబ పెద్దలు
- రైలు కింద పడిన ప్రేమ జంట



మృతులు దానబోయిన మహేష్ (22), నండ్రు శైలజ (20)

6

ప్రత్యేక రైళ్ల ద్వారా బాదేందుకేనా..

- రైల్వే టిక్కెట్ల అడ్వాన్స్ రిజర్వేషన్ కాలం తగ్గింపుపై ప్రయాణికుల సందేహం
- రైల్వే చూపుతున్న కారణాలు సహేతుకంగా లేవని వాదన



ధాన్యం సేకరణ.. సరికొత్తగా

- జిల్లాల వారీగా లక్ష్యాలు పెంపు
- సత్వరమే నగదు చెల్లించేలా ప్రణాళికలు
- నూతనంగా మార్గదర్శకాలు జారీ చేసిన ప్రభుత్వం
- అన్నదాతల ప్రయోజనాలు కాపాడడమే అంతిమ లక్ష్యం
- ఇష్టమైన మిల్లులకే ధాన్యం రవాణా చేసుకునే వెసులుబాటు
- గత ప్రభుత్వంలో దారుణంగా పడిపోయిన సేకరణ

బాపట్ల, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): ప్రహసనాన్ని తలపించిన ధాన్యం సేకరణ.. అలవికాని నిబంధనలు.. మిల్లర్ల మాయాజాలం.. డబ్బులు కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన దుస్థితి.. చెల్లింపులు సంగతి అయితే చెప్పక్కర్లేదు.. నిలువునా మోసాలు.. ఇదీ ఐదేళ్ల వైసీపీ పాలనలో ధాన్యం సేకరణ తీరు. ఇక ప్రకృతి విపత్తులు సంభవించినప్పుడు నిబంధనలు సడలించి ధాన్యాన్ని సేకరిస్తామనే ఊరడింపు మాటలు తప్పితే ఆచరణలో అమలైన దాఖలాలే లేవు. ఈ పరిస్థితుల్లో అన్నదాతల కష్టాలను గట్టెక్కించేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధమైంది. గత ప్రభుత్వం నిలకడలేని నిర్ణయాలతో అన్నదాతలను తీవ్ర ఇబ్బందులకు గురిచేయగా కూటమి ప్రభుత్వం సరికొత్తగా సేకరణకు సిద్ధమైంది. ధాన్యం సేకరణలో గత ప్రభుత్వ హయాంలో నెలకొన్న బాలారిష్టాలన్నింటికి చరమగీతం పాడి ధాన్యానికి మద్దతు ధర పొందడం అనేది రైతు హక్కుగా చేసి వారికి న్యాయంచేయడానికి కూటమి ప్రభుత్వం నడుం బిగించింది. ఖరీఫ్ నుంచే మార్చిన మార్గదర్శకాలను అమల్లోకి తేవడంతోపాటు రైతుల ఖాతాల్లో నగదును వెంటనే జమచేసేలా ప్రణాళికలు రచిస్తోంది. ఈ క్రమంలో త్వరలో చేపట్టబోయే ధాన్యంసేకరణను సరికొత్తగా పట్టాలెక్కించడానికి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

బాపట్ల జిల్లాలో అత్యధికంగా..

ఖరీఫ్‌లో వరిసాగు అత్యధికంగా బాపట్ల జిల్లాలో దాదాపు 2.15 లక్షల ఎకరాల్లో సాగవుతూ ఉండగా దిగుబడి అంచనాలు 5.50 లక్షల టన్నులుగా ఉంది. ఉమ్మడి గుంటూరు జిల్లావ్యాప్తంగా చూస్తే వరిసాగు గతంలో దాదాపుగా 1.65 లక్షల హెక్టార్లలో సాగవుతూ వస్తోంది. ఈ ఖరీఫ్ సీజన్‌లో ధాన్యం సేకరణ లక్ష్యం బాపట్ల జిల్లాలో 50,000 మెట్రిక్ టన్నులు కాగా, గుంటూరు జిల్లాలో 10,000 టన్నులు, పల్నాడు జిల్లాలో 5,000 టన్నులు సేకరించాలని యంత్రాంగం నిర్ధేశించుకుంది. గతంలో ధాన్యం సేకరణలో రైసుమిల్లుల యాజమాన్యాలు అన్నదాతలను తీవ్ర ఇక్కట్లకు గురిచేసేవారు. ఇక మీదట మిల్లుల ర్యాండమైజేషన్ ప్రక్రియను రద్దు చేసి అన్నదాతలు తమకు ఇష్టమైన మిల్లులకే ధాన్యం తరలించుకునే వెసులుబాటును కూటమి ప్రభుత్వం కల్పించింది. గతంలో మిల్లులకు తీసుకెళ్లిన ధాన్యం విషయంలో రైతులు గంటల తరబడి నిరీక్షించాల్సి వచ్చేది. రైతుల ఇక్కట్లకు స్వస్తి పలికే విధంగా ప్రతి మిల్లుకు ఓ ఉద్యోగిని పరిశీలకుడుగా నియమించి అటు అన్నదాతలకు ఇటు అధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం చేరవేసేలా నిర్ణయం తీసుకుంది. గతంలో ధాన్యం డబ్బులు సకాలంలో జమకాక అన్నదాతలు పడిన ఇబ్బందులు అన్నీఇన్నీకావు. ఇకపై ఇలాంటి ఎదురుచూపులకు ఆస్కారం లేకుండా ధాన్యం అమ్మిన వారం రోజుల్లోనే రైతుల ఖాతాల్లో డబ్బులు జమయ్యేలా కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

లక్ష్యాలు చేరుకోవాల్సిందే...

గత ప్రభుత్వంలో ధాన్యం సేకరణ లక్ష్యం కేవలం అంకెలకే పరిమితమయ్యేది. పైగా బహిరంగ మార్కెట్‌లో ధర ఎక్కువగా ఉండడం వల్ల కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రావడం లేదనే సమర్థనను కూడా అధికారులు ఇచ్చుకునేవారు. కానీ క్షేత్రస్థాయి పరిస్థితులు మాత్రం అందుకు భిన్నంగా ఉండేవి. అలవిమాలిన నిబంధనల చట్రానికి తోడు నగదు చెల్లింపులో గత ప్రభుత్వం అవలంభించిన నిర్లక్ష్య ధోరణే సేకరణకు ప్రతిబంధకాలుగా ఉండేవి. గత్యంతరం లేని పరిస్థితుల్లో దళారులకు తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముకున్న రైతన్న తీవ్రంగా నష్టపోయేవారు. ఈ పరిస్థితుల్లో ఈ సీజన్ నుంచి ఏ కారణంతోనూ మద్దతు ధరకు ధాన్యం కొనుగోలును యంత్రాంగం నిరాకరించకూడదని ఆదేశించింది. నిబంధనల విషయంలో ఉదారంగా వ్యవహరించాలని నిర్దేశించింది. జిల్లాల వారీగా త్వరలో ప్రారంభమయ్యే ఖరీఫ్ ధాన్యం సేకరణ లక్ష్యాలను యంత్రాంగం చేరుకోవాల్సిందేననే స్పష్టమైన ఆదేశాలను జారీ చేసింది

గతంలో లక్ష్యంలో సగం కూడా చేరుకోలేక..

వైసీపీ ప్రభుత్వ అస్తవ్యస్త విధానాల వల్ల గడచిన మూడేళ్లలో ధాన్యం సేకరణ ఏటికేడు కుచించుకుపోయింది. 2022--23 ఆర్థిక సంవత్సరానికి ఖరీఫ్ సీజన్‌లో బాపట్ల జిల్లాలో సేకరించిన ధాన్యం 40 మెట్రిక్ టన్నులు కాగా అది గతేడాది 32,000కు పడిపోయింది. ఇక గుంటూరు, పల్నాడు జిల్లాల్లోనూ విధించుకున్న లక్ష్యాలకు సేకరణకు పొంతనలేని పరిస్థితి. గడచిన ఆర్థిక సంవత్సరం ఖరీఫ్‌కు గుంటూరు జిల్లాలో 15,000 మెట్రిక్ టన్నులు లక్ష్యం పెట్టుకోగా అది 4,000 మెట్రిక్ టన్నులకే పరిమితమైంది. ఇక పల్నాడు జిల్లాలో పెట్టుకున్న లక్ష్యం పదివేల టన్నులు కాగా 5,000 మెట్రిక్ టన్నులకే అది కుచించుకుపోయింది ఇలా ఏటికేడు సేకరణ లక్ష్యాలకు ముగింపు లెక్కలకు సంబంధం లేకుండా ధాన్యాన్ని సేకరించి మమ అనిపించి గత ప్రభుత్వం చేతులు దులుపు కునేది.

గుంటూరులో డ్రగ్స్ కలకలం

- 66 గ్రాముల ఎండీఎంఏ స్వాధీనం.. ఇద్దరి అరెస్టు
- బెంగళూరు.. గుంటూరు వయా హైదరాబాద్‌కు రవాణా
- సప్లయర్, వినియోగదారుల కోసం పోలీసుల గాలింపు

గుంటూరు, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): గుంటూరులో మళ్లీ డ్రగ్స్ కలకలం రేపింది. ప్రమాదకరమైన ఎండీఎంఏ డ్రగ్‌ను గుం టూరులో పోలీసులు గుర్తించారు. ఇద్దర్ని అరెస్టు చేసి 5లక్షల ఖరీదైన 66 గ్రాముల డ్రగ్‌ను స్వాధీనం చేసుకున్నారు. బెంగళూరు నుంచి గుంటూరుకు తర లించి ఇక్కడి నుంచి హైదరాబాద్‌కు పంపేందుకు సిద్ధమైన క్రమంలో ఇన్నర్‌రింగ్‌రోడ్డుకు చెందిన షేక్ యూసుఫ్ షరీఫ్‌ను, లాడ్జిసెంటర్‌లోని ఏఎల్ బీఈడీ కళాశాల కాంపౌండ్‌లో ఉండే బట్టు డోనాల్డ్ అలి యాస్ టోనీలను పోలీసులు అరెస్టుచేశారు. డ్రగ్స్‌ను హైదరాబాద్‌కు పంపేందుకు ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుకోసం వేచిఉండగా కొత్తపేట పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు శుక్రవారం కేసు వివరాలను ఎస్పీ సతీష్‌కుమార్ మీడియాకు వివరించారు. యూసుఫ్ షరీఫ్ గతంలో బెంగళూరులో ఉద్యోగం చేసే ప్రాంతంలో పరిచయమైన వ్యక్తి ద్వారా ఎండీఎంఏ డ్రగ్ అలవాటైంది. ఆ తర్వాత అక్కడ ఉద్యోగం మానేసిన యూసుఫ్ కొంతకాలం విదేశాల్లో ఉన్నారు. తిరిగి గుంటూరుకు వచ్చి ప్రస్తుతం ఖాళీగా ఉంటున్నాడు. ఈ క్రమంలో బెంగళూరు గతంలో పరిచయమైన వ్యక్తి ద్వారా డ్రగ్స్ తెప్పించుకుని డీజే ఈవెంట్ ఆర్గనైజరైన డోనాల్డ్‌తో కలిసి వినియోగిస్తున్నాడు. హైదరాబాద్‌లోని స్నేహితులు డ్రగ్ తెప్పించమని రూ.లక్ష యూసుఫ్ షరీఫ్‌కు పంపారు. ఈ క్రమంలో బెంగళూరులోని తన స్నేహితుడికి రూ.75 వేలు పంపగా ఈ నెల 16న ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో గుంటూరుకు పంపాడు. అందులో కొంచెం డోనాల్డ్ ఇచ్చి మిగిలిన డ్రగ్‌ను హైదరాబాద్‌లోని స్నేహితులకు ఇచ్చేందుకు సిద్ధమవగా కొత్తపేట సీఐ ఎం వీరయ్యచౌదరి ఆధ్వర్యంలో సిబ్బంది దాడి చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి ఐదు లక్షల ఖరీదైన 66.26 గ్రాముల ఎండీఎంఏ డ్రగ్‌తో పాటు నాలుగు స్మార్ట్ ఫోన్లు, ఐప్యాడ్, పోర్టబుల్ ఎలక్ట్రానిక్ వేయింగ్ మిషన్, డ్రగ్స్ పీల్చడానికి ఉపయోగించే ట్యూబులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించినట్లు ఎస్పీ తెలిపారు.



నిందితుల నుంచి స్వాధీనం చేసుకున్న డ్రగ్స్ పరికరాలు, సెల్ ఫోన్లు



స్వాధీనం చేసుకున్న డ్రగ్స్ వినియోగించే పరికరాలను పరిశీలిస్తున్న ఎస్పీ సతీష్‌కుమార్, పక్కన డీఎస్పీ అజీజ్, సీఐ వీరయ్యచౌదరి

పథకాల పురోగతికి.. 'దిశ'

- ఎంపీ కృష్ణప్రసాద్ అధ్యక్షతన నేడు సమీక్ష
- గత ప్రభుత్వం దారి మళ్లించిన నిధులపై ఆరా

బాపట్ల, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల అమలుతో పాటు వాటి పురోగతిని పర్యవేక్షించడానికి మూడు నెలలకు ఒకసారి దిశ(జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ) సమావేశం జరపాలనేది కేంద్ర గ్రామీణాభివృద్ధిశాఖ నిర్ణయం. కేంద్రం భాగస్వామ్యం ఉండే అన్ని విభాగాల్లో అమలయ్యే పథకాల అమలును ఈ దిశ సమావేశంలో సమగ్రంగా చర్చించి లోటుపాట్లను కేంద్రం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు ప్రజలకు వాటి ఫలాలు అందుతున్నాయా లేదా అనేది కూడా సమగ్రంగా చర్చించనున్నారు. ఎంపీ కృష్ణప్రసాద్ అధ్యక్షతన కలెక్టరేట్ వేదికగా శనివారం దిశ సమావేశం జరగనున్నది. కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో అమలు చేస్తున్న పథకాలకు సంబంధించి ఆయా విభాగాల అధికారులతో పాటు జిల్లాలో ఉన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉమ్మడి గుంటూరు, ప్రకాశం జడ్పీ ఛైర్‌పర్సన్లకు కూడా దిశ సమావేశ ఆహ్వానాన్ని అధికారులు పంపారు. ఉపాధి హామీ పనులు, దీన్ దయాళ్ అంత్యోదయ యోజన, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన, ఇంటిగ్రేటెడ్ చైల్డ్ డెవలప్‌మెంట్ స్కీమ్స్, బేటీ బచావో...బేటీ పడావో తదితర పథకాలన్నింటిపై దిశ వేదికగా విస్తృత చర్చ జరగనుంది. గత ప్రభుత్వంలో ఎంపీ ల్యాడ్స్ వినియోగంతో పాటు ప్రస్తుతం అందుబాటులో ఉన్న నిధులను ప్రాథమ్యాలకు అనుగుణంగా వేటికి ఖర్చు పెట్టాలనే చర్చ కూడా సమావేశంలో జరగనుంది. వైసీపీ ప్రభుత్వంలో ఎంపీ ల్యాడ్స్‌కు సంబంధించి రూ.52 లక్షల విలువైన మూడు పనులు ఇంకా పెండింగ్‌లో ఉన్నట్లు అధికారులు తేల్చారు. 54 లక్షలు ఖర్చు కాకుండా ఉండిపోవడంతో వాటిని ప్రస్తుత ఎంపీ నిధులకు జత చేసి అభివృద్ధి పనులకు ఖర్చు చేయనున్నారు. బాపట్ల ఎంపీ ల్యాడ్స్ రూ.5 కోట్లు ఇప్పటికే విడుదల కాగా వాటి వినియోగానికి సంబంధించి కూడా అధికారులు చర్చించనున్నారు. గత ప్రభుత్వంలో లాగా ఎంపీ ల్యాడ్స్ ఖర్చు చేయడంలో నిర్లక్ష్యం వహించకుండా పెండింగ్ పనులను పూర్తి చేయడంతో పాటు కొత్త వాటికి వర్క్ ఆర్డర్ ఇచ్చే విధంగా కసరత్తు చేయనున్నారు. కలెక్టర్ కార్యాలయం వెనక భవనంలో ఎంపీ ఫెసిలిటేషన్ కార్యాలయాన్ని ఇప్పటికే ఏర్పాటు చేయగా శనివారం దానిని ప్రారంభించనున్నారు.



జిల్లా కలెక్టర్ కార్యాలయం

గతంలో నిధుల దారి మళ్లింపు


గత వైసీపీ ప్రభుత్వంలో కేంద్ర పథకాలకు రాష్ట్ర ప్రభుత్వ మ్యాచింగ్ వాటా జారీ చేయకపోగా కేంద్రం నిధులను యథేచ్ఛగా దారి మళ్లించింది. ఇవన్నీ బహిర్గతమవుతాయనే ఉద్దేశంతో మూడు నెలల కొకసారి జరపాల్సిన దిశ సమావేశాన్ని పూర్తిగా అటకెక్కించిన ఘనత వైసీపీది. శనివారం జరగబోయే సమావేశంలో గత ప్రభుత్వంలో దారి మళ్లిన కేంద్రం నిధులపై కూడా చర్చ జరిగే అవకాశం ఉంది.

భూ సమస్యలు పరిష్కరించాలి

చౌక దుకాణాల్లో ఖాళీలు భర్తీ చేయాలి

రెవెన్యూ అధికారులకు జేసీ ప్రఖర్‌జైన్ ఆదేశాలు

బాపట్ల, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో భూ సమస్యలను పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జేసీ ప్రఖర్‌జైన్ ఆదేశించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం జరిగిన జిల్లాస్థాయి రెవెన్యూ సదస్సులో ఆయన ప్రసంగించారు. భూ సమస్యలపై కార్యాలయాలకు వచ్చేవారిపై నిర్లక్ష్యం వీడాలన్నారు. బాధితుల సమస్యలు క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత వారు సంతృప్తి చెందేలా పరిష్కరించాలన్నారు. ఒకే ప్రాంతం నుంచి పలుమార్లు అర్జీలు వస్తుంటే కలెక్టరేట్‌కు సమాచారం ఇవ్వాలన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి బాధితుల సమస్యలు పరిష్కరించడంతోపాటు సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. రేషన్ దుకాణాల సమస్యలపై నమోదైన 142 అర్జీలను పరిష్కరించాలన్నారు. చౌక దుకాణాల ఖాళీలను షెడ్యూల్ ప్రకారం భర్తీ చేయాలన్నారు. ఖరీఫ్ సీజన్‌లో ప్రభుత్వ లక్ష్యం మేరకు 50 వేల మెట్రిక్ టన్నుల సేకరణకు చర్యలు తీసుకోవాలన్నారు. 150 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, కలెక్టరేట్‌లో రైతుల కోసం కంట్రోల్‌రూమ్ ఏర్పాటు చేయాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జేసీ ప్రఖర్‌జైన్

షెడ్యూలు ప్రకారం నిర్వహించాలి

నీటిసంఘాల ఎన్నికలను షెడ్యూల్ ప్రకారం నిర్వహించాలని జేసీ తెలిపారు. నీటి తీరువా చెల్లింపులు, పంటకాల్వలపై ఆధారపడి సాగు చేస్తున్న రైతులు ఓటరు జాబితాలో ఉండాలన్నారు. జాతీయ రహదార్ల భూసేకరణలో బాధితులకు తక్షణమే పరిహారం అందించాలన్నారు. బాపట్లలో స్టేడియం నిర్మాణానికి అవసరమైన భూమి సర్వే చేసి నివేదిక ఇవ్వాలన్నారు. సమావేశంలో డీఆర్వో సి.హెచ్.సత్తిబాబు, ఆర్డీవోలు, తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

పూర్వీకుల దానం.. ఆక్రమణకు అల్లుడి యత్నం

- గ్రామస్తుల ఆందోళన.. పోలీసులకు ఫిర్యాదు

బాపట్ల, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): పూర్వీకులు దానం చేసిన స్థలాన్ని ఆక్రమించుకునేందుకు ఆ ఇంటి అల్లుడి యత్నంచగా గ్రామస్తులు అడ్డుకుని పోలీసులకు ఫిర్యాదు చేసిన ఘటన శుక్రవారం బాపట్ల మండలం జిల్లెళ్ళమూడి గ్రామంలో చోటుచేసుకుంది. ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న జిల్లెళ్ళమూడిలో నూరేళ్ళ క్రితం ఖగ్గా వంశస్థులు సుమారు 7 ఎకరాల పొలాన్ని గ్రామాభ్యుద్ధికి దానం చేశారు. అందులో తాగునీటి చెరువుతోపాటు గుడి, బడి నిర్మించగా గ్రామస్తులు వీటిని వినియోగించుకుంటున్నారు. ఖగ్గా వంశంలో ఓ మహిళను వివాహం చేసుకున్న అదే గ్రామానికి చెందిన వేల్పూరి ధర్మారావు ఇప్పుడొచ్చి తమ పూర్వీకులు దానం చేసిన భూమి తమదేనంటూ అడ్డం తిరిగాడు. చెరువు, గుడి, బడికి వెళ్లే రోడ్డుకు అడ్డుగా కంచవేసి ఎవరినీ రానీయకుండా చేస్తున్నాడు. పైగా చెరువులో నీటిని కలుషితం చేస్తానని బెదరించడం, ప్రశ్నించినవారిని దుర్భాషలాడటం చేస్తున్నాడు. దీంతో గ్రామస్తులంతా కలిసి ఇతడిపై గ్రామ కార్యదర్శి నాగలక్ష్మికి ఫిర్యాదు చేశారు. కార్యదర్శి చెప్పినా అతను తగ్గలేదు. దీంతో పోలీసుల దృష్టికి తీసుకెళ్లగా వెదుళ్ళపల్లి ఎస్‌ఐ పి.జనార్ధనరావు సిబ్బందితో కలిసి శుక్రవారం గ్రామంలో విచారించారు. సమస్యకు కారణమైన వేల్పూరి ధర్మారావు ఎస్‌ఐ వద్ద కూడా పొలం తమదని వాదించగా పత్రాలు చూపించమంటే చూపించలేదు. దీంతో పోలీసులు అతడిపై ఫిర్యాదు చేయాలని గ్రామకార్యదర్శికి ఎస్‌ఐ సూచించారు.



రోడ్డుకు అడ్డుగా ముళ్ళమండలు



గ్రామస్తులతో మాట్లాడుతున్న వెదుళ్ళపల్లి ఎస్సై దారా శ్రీనివాసరావు

లారీ ఢీకొని ఇద్దరు మృతి

తాడికొండ, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): బైక్‌ను లారీ ఢీకొట్టడంతో ఇద్దరు మృతి చెందిన సంఘటన శుక్రవారం నిడుముక్కల గ్రామంలో జరిగింది. పోలీసుల కథనం మేరకు.. తుళ్లూరు గ్రామ పంచాయతీలో కార్మికులుగా పనిచేస్తున్న కంతేటి ఏసు (63), బత్తుల అయ్యప్పస్వామి(45) ద్విచక్ర వాహనంపై నిడుముక్కల గ్రామంలో ఓ ఫంక్షన్‌కు వెళ్లి ఇంటికి తిరిగి బయలు దేరారు. నిడుముక్కల- తాడికొండ అడ్డరోడ్డు మధ్యలోకి రాగానే గుంటూరు నుంచి అమరావతి వెళ్తున్న లారీ ఎదురుగా బైక్‌ను ఢీకొట్టడంతో ఇద్దరి తలలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. అయ్యప్పస్వామికి భార్య కుమాడు, కుమార్తె ఉన్నారు. ఏసు భార్య ఇటీవల మృతి చెందారని, ఆయనకు ఇద్దరు కుమార్తెలు, కుమారులు ఉన్నారని పోలీసులు తెలిపారు. తాడికొండ సీఐ కె.వాసు సంఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. పోస్టుమార్టం నిమిత్తం గుంటూరు జీజీహెచ్‌కు తరలించారు.

పెళ్లిని అంగీకరించలేదని.. ప్రేమికుల ఆత్మహత్య

- కులాంతర వివాహాన్ని వ్యతిరేకించిన కుటుంబ పెద్దలు
- రైలు కింద పడిన ప్రేమ జంట


బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే నరేంద్ర కుమార్

పెదకాకాని, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ప్రేమ పెళ్లిని పెద్దలు అంగీకరించలేదన్న మనస్తాపంతో ప్రేమికులు ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రమైన పెదకాకానిలోని నంబూరు రైల్వే స్టేషన్ సమీపంలో రైల్వే పట్టాలపై గురువారం రాత్రి జరిగింది. రైల్వే పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. పెదకాకాని యాదవపాలెంకు చెందిన దానబోయిన సాంబశివరావు చిన్న కుమారుడు దానబోయిన మహేష్ (22) డిగ్రి వరకు చదువుకున్నాడు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం రుద్రవరం గ్రామానికి చెందిన నంద్రు వెంకయ్య కుమార్తె శైలజ చదువుకుని ఉద్యోగం నిమిత్తం హైదరాబాద్ వచ్చింది. హైదరాబాదు ఓ ప్రైవేట్ సెల్‌ఫోన్ కంపెనీలో ఇద్దరికీ ఉద్యోగాలు వచ్చాయి. ఇద్దరూ ఒకే కంపెనీలో పని చేస్తున్న క్రమంలో వారిద్దరి మధ్య పరిచయం ఏర్పడి అది ప్రేమగా మారింది. వారి ప్రేమ వ్యవహారాన్ని ఇరువురి కుటుంబ పెద్దలకు తెలియజేశారు. ఈ క్రమంలో ఇద్దరూ హైదరాబాదులో ఉద్యోగాన్ని వదులుకొని గుంటూరు వచ్చారు. ఇరువురి కుటుంబాలకు తెలియకుండా గుంటూరు వచ్చి నివాసం ఉన్నారు. మహేష్ సెల్‌ఫోన్ కంపెనీలో ఉద్యోగం చేస్తుండగా, శైలజ గుంటూరు నగరంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో రిసెప్షనిస్ట్‌గా పనిచేస్తుంది. పది రోజుల క్రితం వీరు ఇరువురు వారి ఇళ్లకి వెళ్లి తమ ప్రేమ వ్యవహారాన్ని పెద్దలకు చెప్పారు. కులాంతర వివాహాన్ని పెద్దలు అంగీకరించకపోవడంతో వారం రోజుల క్రితం ఇద్దరూ వారి ఇళ్లల్లో నుంచి వచ్చేశారు. దీంతో యువతి తల్లిదండ్రులు తమ కుమార్తె అదృశ్యమైందని, అందుకు కారణం పెదకాకానికి చెందిన మహేష్ కారణమని నందిగామ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేశారు. మహేష్ తల్లిదండ్రులను నందిగామ పోలీసులు పిలిపించి విచారించారు. మా అబ్బాయి కూడా వారం రోజులుగా కనిపించడంలేదని వారు పోలీసులకు తెలిపారు. వీరు ఎక్కడికి పోయారా.. అని ఇరువురి తల్లిదండ్రులు మదనపడుతుండగా రైల్వే పట్టాలపై నంబూరు రైల్వే స్టేషన్ సమీపంలో మృతదేహాలై పడి ఉన్నారు. గురువారం రాత్రి ద్విచక్ర వాహనంపై లగేజ్ బ్యాగులతో శైలజ, మహేష్ అక్కడికి చేరుకొని ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకొని రైల్వే పట్టాలపై పడుకున్నారు. రైలు వారి పైన పోవడంతో తలభాగాలు కట్ అయ్యాయి. తలలో మెదడు ఇరువురికి బయటకు వచ్చేసింది. శైలజ కాలు తెగి రైల్వే పట్టాల అవతల పడింది. స్థానికులు పెదకాకాని పోలీసులకు సమాచారం అందించారు. రైల్వే సీఐ అంజిబాబు, ఎస్సై రమేష్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించారు.

మృత్యులోనూ వీడని బంధం

శైలజ, మహేష్‌కు మధ్య ఏర్పడిన స్నేహం ప్రేమగా మారి చివరకు మృత్యువులో కూడా ఇద్దరు కలిసి మరణించారు. మృత్యువులో కూడా వీరి బంధం వీడలేదు. ఒకరినొకరు అర్థం చేసుకొని, గాఢంగా ప్రేమించుకోవడం వల్లే ఇద్దరు కలిసి మరణించారు. కులాంతర వివాహాన్ని కుటుంబ పెద్దలు అంగీకరించకపోవడంతో వీరు ఆత్మహత్య చేసుకున్నారు. రైలు పట్టాలపై తలలు పెట్టి, ఒకరి చేయి మరొకరు పట్టుకొని బలవంతంగా మరణించారు.

ఎమ్మెల్యే నరేంద్ర పరామర్శ..

సమాచారం తెలుసుకున్న పొన్నూరు ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకున్నారు. చిన్న వయసులో ఇరువురు మృతి చెందడాన్ని చూసి విచారం వ్యక్తం చేశారు. ఇది అత్యంత బాధాకరమని ఆయన వేదన చెందారు. మృతుడు మహేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ప్రత్యేక రైళ్ల ద్వారా బాదేందుకేనా?

- రైల్వే టిక్కెట్ల అడ్వాన్స్ రిజర్వేషన్ కాలం తగ్గింపుపై ప్రయాణికుల సందేహం
- రైల్వే చూపుతున్న కారణాలు సహేతుకంగా లేవని వాదన

గుంటూరు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): రైల్వే టిక్కెట్ల అడ్వాన్స్ రిజర్వేషన్ పీరియడ్(ఏఆర్‌పీ)ని 120 రోజుల నుంచి 60 రోజులకు కుదిస్తూ రైల్వేబోర్డు జారీ చేసిన ఉత్తర్వులపై ప్రయాణికులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. నవంబరు 1వ తేదీ నుంచి అమల్లోకి రానున్న ఈ మార్పు వలన తమకు ఏమాత్రం మేలు జరగదన్న అభిప్రాయాన్ని వ్యక్తపరుస్తున్నారు. పైగా దీని వలన తత్కాల్ సమయంలో ఎలాగైతే బుకింగ్స్‌కి రద్దీ తలెత్తుతుందో ఇకపై ప్రతీ రోజు ఉదయం 8 గంటలకు 60 రోజుల దాటిన తర్వాత రోజు రైళ్లలో టిక్కెట్ల రిజర్వేషన్ ఓపెన్ కాగానే వాటి కోసం ఆన్‌లైన్, పీఆర్ఎస్ కౌంటర్లలో రద్దీ ఏర్పడుతుందని చెబుతున్నారు. గతంలో ఈ పరిస్థితిని చూసే ఏఆర్‌పీని 120 రోజులకు పెంచారని, ఇప్పుడు తగ్గించడం వలన ఉపయోగం ఏమిటని ప్రశ్నిస్తున్నారు.

డిమాండ్‌పై స్పష్టత కోసమే..

రైళ్లలో ఏఆర్‌పీ 1995 సెప్టెంబరు 1వ తేదీ నుంచి 1998 జనవరి 31వ తేదీ వరకు 30 రోజులు ఉండేది. దీనిని ఆ తర్వాత సవరించి 60 రోజులకు పెంచారు. 2015 జనవరి 1వ తేదీ వరకు 60 రోజుల ఏఆర్‌పీ అమల్లో ఉంది. ఆ తర్వాత 120 రోజుల ఏఆర్‌పీని తీసుకొచ్చారు. దాదాపుగా ఈ నూతన విధానం అమలులోకి వచ్చి పదేళ్లు పూర్తి కావస్తుంది. ఇప్పుడు హఠాత్తుగా తిరిగి రోజుల ఏఆర్‌పీని రైల్వే శాఖ కుదించేసింది. ఇందుకు కొన్ని కారణాలను చెబుతున్నది. 61 నుంచి 120 రోజుల మధ్యన ఏఆర్‌పీలో బుకింగ్ అవుతున్న టిక్కెట్లలో 21 శాతం రద్దు చేసుకొంటున్నారని పేర్కొంటుంది. అలానే మరో 5 శాతం టిక్కెట్లను బుకింగ్ చేసుకొన్న వారు ఓ వైపు రద్దు చేసుకోకుండా మరోవైపు ప్రయాణం చేయడం లేదని తెలిపింది. దీనివలన రైలు ప్రయాణ డిమాండ్‌పై స్పష్టత ఉండటం లేదని చెప్పింది. 60 రోజులకు ఏఆర్‌పీని కుదించడం వలన వాస్తవ రైలు ప్రయాణ డిమాండ్‌పై స్పష్టత ఉంటుందని, తద్వారా మరిన్ని ప్రత్యేక రైళ్లను ప్లాన్ చేయవచ్చని తెలిపింది.

సకాలంలో నడిపేటట్లు అయితే..

కాగా ప్రత్యేక రైళ్లు అనగానే ప్రయాణికులు భయపడిపోతున్నారు. వీటిల్లో తత్కాల్(రెగ్యులర్ రైళ్లలో కంటే అదనపు) ఛార్జీని వసూలు చేస్తారు. పైగా వాటిని నిర్ణీత షెడ్యూల్ ప్రకారం నడపరు. ఎక్కడికక్కడ రెగ్యులర్ రైళ్లకు క్రాసింగ్‌లు, ప్రిసిడెన్స్‌లు ఇచ్చి లూప్‌లైన్‌లో గంటల తరబడి పెడుతూ ప్రయాణికుల సహనాన్ని పరీక్షిస్తుంటారు. ముఖ్యంగా తెనాలి వంటి రైల్వేస్టేషన్‌లో స్పెషల్ ట్రైన్ రాత్రి 9 గంటలకు వెళ్లిందంటే కనీసం రెండున్నర గంటల పాటు దానిని లూప్‌లైన్‌లో పెట్టక తప్పని పరిస్థితి. ఇందుకు కారణం ఆ సమయంలో ప్రతీ ఐదు నిమిషాలకు ఒక రైలు మెయిన్‌లైన్‌లో కూత పెడుతూనే ఉంటుంది. ఐదు, ఆరు గంటల ఆలస్యంగా గమ్యస్థానాలకు చేరుతుంటాయి. ప్రత్యేక రైళ్లను ప్లాన్ చేసి వాటిని సకాలంలో నడిపితే ఏఆర్‌పీని 60 రోజులకు కుదించినా ఇబ్బంది ఉండదని, ఎటొచ్చి వాటిని ఆలస్యంగా నడపడమే అసలు సమస్యన్న అభిప్రాయాన్ని ప్రయాణికులు వ్యక్తపరుస్తున్నారు.

తిరుమలకు వెళ్లే వారికి ఇబ్బందే..

ప్రస్తుతం తిరుమలకు స్పెషల్ ఎంట్రీ దర్శన్, వివిధ రకాల సేవల కోసం వెళ్లే యాత్రికులు ఇంచుమించు 100 రోజులు ముందుగానే బుకింగ్ చేసుకొంటారు. జనవరి నెల 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు వివిధ సేవల ఆన్‌లైన్ బుకింగ్ ఈ నెల 20వ తేదీ తర్వాత ప్రారంభం అవుతుంది. దీనివలన ఆయా తేదీల్లో రైళ్లలో బెర్తులు ఖాళీ ఉన్నాయో, లేవో చూసుకొని ఆ తేదీకి తిరుమల టిక్కెట్‌లు బుకింగ్ చేసుకొంటారు. ఇప్పుడు రైల్వే శాఖ 60 రోజులకు ఏఆర్‌పీని కుదించడం వలన యాత్రికులు తొలుత తిరుమల టిక్కెట్‌లు బుకింగ్ చేసుకొని ఆ తర్వాత రైల్వే టిక్కెట్ల కోసం ఎదురు చూడాలి. ఒకవేళ రద్దీ వలన రైళ్లలో టిక్కెట్‌లు బుకింగ్ చేసుకోలేకపోతే ప్రయాణం ఆర్థికంగా భారం అవుతుంది.

అమరావతి రైతుల కౌలు సమస్య పరిష్కరిస్తాం

- సీఆర్డీఏ అదనపు కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్

తుళ్లూరు, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి) రాజధాని అమరావతి ప్రాంతంలో రైతులకు సంబంధించిన కౌలు సమస్యలను ఇప్పటి వరకు కొన్ని పరిష్కరించి వారి ఖాతాల్లో నగదు జమ చేశామని, మిగిలిన వారి సమస్యలను కూడా వెంటనే పరిష్కరిస్తామని ఏపీసీఆర్డీఏ అదనపు కమిషనర్ జి.సాయి సూర్య ప్రవీణ్ చంద్ హామీ ఇచ్చారు. శుక్రవారం తుళ్లూరు సీఆర్డీఏ ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ డేలో రాజధాని రైతులు విశేషంగా పాల్గొని వారి సమస్యలను అదనపు కమిషనర్‌కి విన్నవించుకున్నారు. ఏపీ సీఆర్డీఏలోని వివిధ విభాగాల అధికారులు గ్రీవెన్స్‌కు హాజరై అదనపు కమిషనర్ కి వచ్చిన సమస్యల్లో అధిక శాతం అక్కడికక్కడే పరిష్కార మార్గం చూపారు. తక్కినవి వెంటనే పరిష్కరించాలని అదనపు కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. కౌలుపై కొందరు రైతులు అదనపు కమిషనర్‌కి నివేదించగా ఇప్పటికే చాలా మంది రైతులకు కౌలు సమస్యలు పరిష్కరించి వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. ప్రతి శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరిగే గ్రీవెన్స్ డేను రైతులు వినియోగించుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌లు ఎం.విశేశ్వర నాయుడు , కె.స్వర్ణమేరి, బి.సాయి శ్రీనివాస్ నాయక్, జి.భీమారావు, డీసీడీవో బొర్రా శ్రీనివాసరావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.


తుళ్లూరు సీఆర్డీఏ కార్యాలయంలో రైతులు ఇచ్చిన అర్జీలను పరిశీలిస్తున్న సీఆర్డీఏ అదనపు కమిషనర్ జీఎస్ఎస్ ప్రవీణ్ చంద్

బకాయిల సమాచారం లేకపోతే ఎలా?

- జడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెన్రీ క్రిస్టినా


సమావేశం నిర్వహిస్తున్న చైర్ పర్సన్ కత్తెర హెన్రీ క్రిస్టినా, సీఈవో జ్యోతి బసు

గుంటూరు సిటీ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): మైనింగ్... రిజిస్ట్రేషన్ శాఖలు ఉమ్మడి జిల్లా పరిషత్‌కు సర్‌ఛార్జి, స్టాంప్ డ్యూటీ రూపేణా కోట్ల రూపాయలు చెల్లించాలి. అసలు ఎంత మొత్తం చెల్లించాలో ఆయా శాఖల అధికారుల వద్ద ఖచ్చితమైన సమాచారం లేదు. ఎప్పుడు చెల్లిస్తారో కూడా రెండు శాఖల అధికారులు స్పష్టంగా చెప్పడం లేదు. ఫలితంగా కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు ఉమ్మడి జిల్లాలో తీవ్ర విఘాతం ఏర్పడుతుంది. రెండేళ్లుగా ఎన్నోసార్లు జిల్లా పరిషత్ అధికారులు లేఖలు రాసినా ఆయా శాఖల నుంచి స్పందన లేదు. చివరకు శుక్రవారం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ కత్తెర హెన్రీ క్రిస్టినా ఇదే వ్యవహారంపై సమీక్షించేందుకు ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. మూడు జిల్లాల అధికారులు వచ్చారు కానీ సమాచారం మాత్రం తీసుకురాలేదు. రెండు శాఖల అధికారుల నిర్లక్ష్యంపై జడ్పీ చైర్‌పర్సన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సరైన సమాచారం లేకుండా ఎందుకు వచ్చారని అధికారులను ప్రశ్నించారు. ఉమ్మడి జిల్లా పరిషత్‌తోపాటు, జిల్లాలో ఉన్న నియోజకవర్గాల్లో ఏ మేరకు సర్‌ఛార్జి, స్టాంప్ డ్యూటీ బకాయిలు ఉన్నాయో సమాచారం లేకుండా ఎలా ఉన్నారని ప్రశ్నించారు. దీంతో అధికారులు సోమవారం నాటికి బకాయిల వివరాలు తీసుకువస్తామని చెప్పారు. వీలైనంత త్వరగా బకాయిలు జమ చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సమావేశంలో జడ్పీసీఈవో వి.జ్యోతి బసు, డిప్యూటీ సీఈవో కృష్ణ, విభాగాల ఏవోలు పాల్గొన్నారు.

ఇదేమిటి ఇలా ఇరికించారు

- అక్రమార్కులపై రైతుల ఆగ్రహం
- తమ ఖాతాలో పడిన రూ.10.24లక్షలు తిరిగి చెల్లింపు

మేడికొండూరు, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): మండలంలో వరద సాయం అక్రమాలు దాదాపుగా బహిర్గతం అయ్యాయి. ఇదేమిటి ఇలా ఇరికించారు.. అంటూ వరద నష్టం జాబితాలో తమ పేరులను ఇరికించిన అక్రమార్కులపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అక్రమాలకు పాల్పడిన ఇద్దరు వ్యక్తులు తాము స్వాహా చేసిన సొమ్మును గురు, శుక్రవారాల్లో తిరిగి రైతులకు అందజేశారు. తమ ఖాతాలో వరద సాయం ఎలా పడిందో తెలియదని చెబుతూ అధికారులకు రైతులు నగదు చెల్లిస్తున్నారు. శుక్రవారం నాటికి 10లక్షల 24వేల రూపాయలను రైతులు తిరిగి చెల్లించారు. పంట నష్టం పరిహారం పంపిణీలో అక్రమాలపై అధికారుల విచారణ మూడో రోజు శుక్రవారం కూడా కొనసాగింది. ఒక్క వెలవర్తిపాడు గ్రామంలోనే 106 హెక్టార్లలో 104 మంది రైతులు నష్టపోయినట్టుగా అధికారులు ప్రభుత్వానికి జాబితా పంపారు. ఈ జాబితాలోనే మేడికొండూరుకు చెందిన బోడెపూడి జోగేశ్వరరావు, వ్యవసాయశాఖలో ఏఈవోగా పని చేస్తున్న నాగరాజు అనే ఇద్దరు తమకు పరిచయమున్న కొందరిని, బంధువులో మరి కొందరిని పంట నష్టపోయిన వారి జాబితాలో చేర్చారు. జాబితాలో సిరిపురం, మేడికొండూరు, గుండ్లపాలెం గ్రామాలతోపాటు మరికొన్ని గ్రామాలకు చెందిన వారు ఉన్నారు. తాము వెలవర్తిపాడు గ్రామంలో వ్యవసాయం చేయలేదని అధికారులకు రాత పూర్వకంగా ఇచ్చారు. అక్రమార్కులిద్దరూ తాము స్వాహా చేసిన సొమ్మును రైతులకు అందజేసి అధికారులకు చెల్లించమని ప్రాధేయపడుతున్నారు.

రూ.10.24 లక్షలు తిరిగి చెల్లించిన రైతులు

పంట నష్ట పరిహారం తమ ఖాతాలో పడిందని చెబుతూ రైతులు ఇప్పటి వరకు రూ.10.24లక్షలు చెల్లించారని విచారణ చేస్తున్న గుంటూరు ఏడీఏ తిరుమల దేవి విలేకరులకు తెలిపారు. వెలవర్తిపాడు గ్రామంలోనే మొత్తం పరిహారం రూ.18 లక్షలు కాగా దానిలో చాలా వరకు సంబంధంలేని వ్యక్తుల ఖాతాలో పడిందని, దీనికి బాధ్యులైన అధికారులను కూడా విచారిస్తామని చెప్పారు. ఇంకా కొంతమంది తాము తిరిగి చెల్లిస్తామని చెబుతున్నారని ఆమె వివరించారు. అక్రమాలపై పూర్తి స్థాయిలో విచారణ చేస్తామన్నారు.

24న జాబ్‌మేళా

గుంటూరు(విద్య), అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో ఈనెల 24న మార్కెట్ సెంటర్‌లోని హిందూ కళాశాలలో జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారి రమాదేవి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాబ్‌మేళాలో అమరాజా బ్యాటరీస్, అపోలో ఫార్మసీ, ఫ్లిప్‌కార్ట్, తనిష్క్ తదితర కంపెనీలు పాల్గొంటాయని తెలిపారు. ఇంటర్, డిగ్రీ, పీజీ, డిప్లమా, ఫార్మసీ పూర్తిచేసి 18 నుంచి 35 సంవత్సరాలలోపు ఉన్న యువత జాబ్‌మేళాలో పాల్గొనవచ్చునని తెలిపారు. బయోడేటా, విద్యార్హతల సర్టిఫికెట్స్‌తో నేరుగా ఇంటర్వ్యూలకు హాజరు కావాలని సూచించారు. ఇతర వివరాల కోసం 0863-2350060లో సంప్రదించాలని సూచించారు.

చీమలమర్రిలో చోరీ

- పది సవర్ల బంగారం, నాలుగు కిలోల వెండి ఆభరణాలు అపహరణ


చోరీ జరిగిన ఇంట్లో పరిశీలిస్తున్న పోలీసులు

నకరికల్లు, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): చీమలమర్రి గ్రామంలో గడ్డం శివరామకృష్ణ ఇంట్లో గురువారం రాత్రి చోరీ జరిగింది. ఈ చోరీలో రూ. 10 లక్షల విలువైన సొత్తు చోరీకి గురైనట్టు గుర్తించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని చీమలమర్రి గ్రామానికి చెందిన గడ్డం శివరామకృష్ణ గురువారం గుంటూరులోని తన మనుమరాలి వివాహ విషయమై కుటుంబ సభ్యులతో కలసి వెళ్లారు. శుక్రవారం ఉదయం ఇంట్లో తలుపులు తీసి ఉన్నాయని స్థానికులు శివరామకృష్ణకు ఫోన్ ద్వారా తెలియజేయటంతో గుంటూరు నుంచి వచ్చారు. పోలీసులకు సమాచారం అందించటంతో చీమలమర్రిలో శివరామకృష్ణ ఇంటికి వెళ్లి పరిశీలించారు. ఇనుప గ్రిల్‌ను తొలగించి లోనికి ప్రవేశించి బీరువాలో ఉన్న నాలుగు ఉంగరాలు, తాళిబొట్టు తాడు, నల్లపూసల గొలుసు, సుమారు నాలుగు కిలోల వెండి ఆభరణాలు, రూ.86 వేల నగదు అపహరించుకు పోయారు. నకరికల్లు ఎస్‌ఐ చల్లా సురేష్, క్లూస్ టీమ్ సంఘటనా స్థలానికి చేరుకొని ఆధారాలు సేకరించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

స్కూల్ టీచర్ మృతి

వినుకొండ టౌన్, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): ప్రమాదవశాత్తూ ద్విచక్ర వాహనం పైనుంచి కింద పడి స్కూల్ టీచర్ మృతి చెందిన సంఘటన మండలంలోని నాగులవరం గ్రామ సమీపంలో శుక్రవారం చోటు చేసుకుంది. మృతురాలి బంధువులు తెలిపిన వివరాల మేరకు.. వినుకొండ మండలం గోకనకొండ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పని చేస్తున్న కొత్తమాసు ధనలక్ష్మి (41) పాఠశాలకు వస్తుండగా, ప్రమాదవశాత్తూ ద్విచక్రవాహనం రోడ్డు గుంతలోకి దిగడంతో అదుపు తప్పింది. వాహనం వెనుక కూర్చొని ఉన్న టీచర్ కింద పడటంతో తలకు తీవ్రగాయాలై అక్కడికక్కడే మృతి చెందారు. రోజూ అద్దంకి నుంచి వెంకటాపురం వరకు వినుకొండ ఆర్టీసీ బస్సులో వచ్చి, అక్కడ నుంచి తన స్కూటీపై గోకనకొండకు వచ్చే వారని, స్కూటీ ఉన్న ఇంటి యజమాని ఇంటికి తాళాలు వేసి ఉండడాన్ని గమనించిన టీచర్, అదే బాటలో నాగులవరం హైస్కూల్‌లో పనిచేస్తున్న ఎం.శ్రీనివాసరావు ద్విచక్రవాహనంపై ఎక్కి ఇద్దరూ పాఠశాలకు వస్తున్నారు. నాగులవరం గ్రామ సమీపంలోకి రావడంతో రోడ్డుపై ఏర్పడిన గుంతల కారణంగా ద్విచక్ర వాహనం తప్పి టీచర్ మృతి చెందారు. పోలీసులు మృతదేహాన్ని వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసిన పోలీసులు, పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతిరాలి భర్త నాగేశ్వరరావు అద్దంకిలో హోల్‌సేల్ వర్తక వ్యాపారం చేస్తున్నారని, వీరికి 7వ తరగతి చదివే ధనూష్ అనే కుమారుడు ఉన్నారు.

రోడ్డు దాటుతున్న వ్యక్తిని బైక్‌తో ఢీ

నకరికల్లు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): రోడ్డు దాటుతున్న వ్యక్తిని బైక్ నడుపుతున్న వ్యక్తి ఢీకొట్టాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం అద్దంకి - నార్కెట్‌పల్లి రాష్ట్ర ప్రధాన రహదారిపై నకరికల్లులోని సాయి నరసింహారెడ్డి నగర్ వద్ద రోడ్డు దాటుతుండగా అడ్డరోడ్డు నుంచి వేగంగా వస్తున్న ఏపీ 16ఏఎం 315 నంబరు గల బైక్ నడిపే వ్యక్తి అతి వేగంగా వస్తూ రోడ్డు దాటుతున్న నరసింగపాడుకు చెందిన పుల్లంశెట్టి సుబ్బయ్య(48)ని ఢీకొట్టాడు. బైక్ నడుపుతున్న వ్యక్తి కూడా కింద పడ్డాడు. ఈ ప్రమాదంలో ఇద్దరికీ బలమైన గాయాలయ్యాయి. 108 వాహనంలో నరసరావుపేట ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ సుబ్బయ్య మృతి చెందాడు. మృతుని కుమారుడు మహేష్ బాబు ఫిర్యాదు మేరకు ఎస్‌ఐ చల్లా సురేష్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పిడుగుపడి గొర్రెల కాపరి మృతి

వినుకొండ టౌన్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): పిడుగుపడి గొర్రెల కాపరి మృతి చెందిన సంఘటన మండలంలోని దొండపాడు గ్రామంలో శుక్రవారం జరిగింది. మృతుడి బంధువులు తెలిపిన వివరాల మేరకు.. పొలంలో గొర్రెలు మేపుతుండగా పి.కొండయ్య (51)పై పిడుగు పడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటనా ప్రాంతానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి, మృతదేహాన్ని వినుకొండ ప్రభుత్వ వైద్యశాలకు తరలించి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.

భవనం పైనుంచి పడి వ్యక్తి మృతి

సత్తెనపల్లి, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): మండలంలోని భట్లూరు గ్రామానికి చెందిన చేకూరి రామకృష్ణ (35) ప్రమాదవశాత్తూ తమ గృహం పైనుంచి పడి మృతి చెందాడు. ఆయన మృతి అనుమానాస్పదంగా ఉండటంతో పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఏరియా వైద్యశాలకు తరలించారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రకాశం బ్యారేజి దిగువకు 54,125 క్యూసెక్కులు

తాడేపల్లి టౌన్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): ఎగువ ప్రాజెక్టుల నుంచి నీటిని విడుదల చేస్తుండడంతో ప్రకాశం బ్యారేజి వద్ద వరద ఉధృతి కొనసాగుతోంది. ఎగువన ఉన్న పులిచింతల ప్రాజెక్టు ప్రధాన వాగుల నుంచి 59,206 క్యూసెక్కుల వరద నీరు బుధవారం ప్రకాశం బ్యారేజి వద్దకు చేరుతున్నట్టు నీటిపారుదల శాఖ జేఈ రాజేష్ తెలిపారు. బ్యారేజి రిజర్వాయర్‌లో 12 అడుగుల నీటిమట్టం కొనసాగుతుండగా 65 గేట్లను 1 అడుగు, 5 గేట్లను 2 అడుగుల మేర ఎత్తి దిగువకు 54 వేల 125 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.

పులిచింతల సమాచారం

అచ్చంపేట, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : ప్రాజెక్టులో శుక్రవారం 42.16 టీఎంసీల నీటి నిల్వ ఉన్నట్టు పులిచింతల ప్రాజెక్టు ఏఈ రాజు తెలిపారు. ఎగువ నుంచి 65,916 క్యూసెక్కుల నీరు ప్రాజెక్టుకు చేరుతుందన్నారు. ప్రాజెక్టు వద్ద 64,312 క్యూసెక్కుల నీరు దిగువ కృష్ణకు విడుదల చేస్తున్నామని తెలిపారు. 16వేల క్యూసెక్కుల నీరు పవర్ జనరేషన్ ద్వారా కృష్ణా నదికి విడుదల అవుతుంది.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.05
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	135, 145,155
చికెన్ విత్ స్కిన్	260.00
చికెన్ స్కిన్ లెస్	270.00

50,503 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు శుక్రవారం 43,523 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా ముందురోజు నిల్వ ఉన్న వాటితో కలిపి 50,503 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఐ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 19,806 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర	వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ			**ఏసీ కామన్ వెరైటీ**		
334	8200	16000	334	8500	16000
నెంబరు.5	8500	16000	నెంబరు. 5	10500	10500
273	12000	13500	273	13000	13500
341	9000	16000	341	10000	17000
4884	12000	13800	4884	11500	16500
సూపర్ 10	-	-	సూపర్ 10	11300	11300
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ			**ఏసీ స్పెషల్ వెరైటీ**		
తేజ	8000	18500	తేజ	8000	18200
బ్యాడిగి	8500	16500	బ్యాడిగి	9000	14500
దేవనూరు డీలక్స్	9000	16000	దేవనూరు డీలక్స్	10000	15000
తెల్లకాయలు	5000	11500	తెల్లకాయలు	5000	10500

నేషనల్ ప్రతిభ అవార్డుకు ఎండీ రియాజ్ ఎంపిక


రియాజ్ అహ్మద్

పిట్టలవానిపాలెం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : ఏపీజే అబ్దుల్ కలాం నేషనల్ ప్రతిభ అవార్డుకు పిట్టలవానిపాలెం చందోలు గ్రామానికి చెందిన ఎండీ రియాజ్ అహ్మద్ ఎంపికయ్యారు. దక్షిణాది ప్రైవేటు లెక్చరర్లు, టీచర్లు సంస్థ వారు నిర్వహించే డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం నేషన్ ప్రతిభా అవార్డును ఈనెల 20వ తేదీన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో రియాజ్ ఈ అవార్డు అందుకోనున్నారని తెలిపారు.

వాలీబాల్ జిల్లా జట్టుకు షబీనా...


సయ్యద్ షబీనా

భట్టిప్రోలు, (కొల్లూరు), అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : వాలీబాల్ జిల్లా జట్టుకు సయ్యద్ షబీనా ఎంపికైంది. గుంటూరు జిల్లా వాలీబాల్ అండర్-17 జట్టుకు వేజండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన జిల్లా జట్టు ఎంపికలో స్థానిక టీఎం రావు ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎంపికైందని, ఈ నెల 21 నుంచి 23 వరకు సత్యసాయి జిల్లా హిందుపూర్‌లో రాష్ట్ర స్థాయిలో జరగనున్న వాలీబాల్ పోటీల్లో పాల్గొననున్నట్లు హెచ్ఎం రామకోటేశ్వరరావు తెలిపారు. శుక్రవారం షబీనాను అభినందించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ పి.మల్లికార్జునరావు, ఎస్ఎంసి ఛైర్మన్ సుగుణకుమారి, పీఈటీలు శ్రీనివాసరావు, అనుల్‌హక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యాలయం నిర్మించాలని వినతి

కొల్లూరు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : ఫౌండేషన్ దశలోనే నిలిచిపోయిన పంచాయతీ భవనాన్ని నిర్మించాలని గ్రామస్తులు ఎంపీడీవో నరసింహారావుకు విన్నవించారు. శుక్రవారం పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా కిష్కిందపాలెంలో పర్యటించిన ఎంపీడీవోతో పాటు మైనేని మురళీకృష్ణకు టీడీపీ నాయకులు, గ్రామస్తులు అసంపూర్తిగా ఉన్న పంచాయతీ కార్యాలయ స్థలాన్ని చూపించారు. గత టీడీపీ ప్రభుత్వంలో శిథిలావస్థలో ఉన్న కార్యాలయాన్ని తొలగించి ఆ స్థానంలో నూతన కార్యాలయ నిర్మాణం తలపెట్టి బేస్‌మెంట్ వేయగా అనంతరం రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి రావటంతో నిర్మాణం అర్ధంతరంగా ఆగిపోయిందని వివరించారు. స్పందించిన ఎంపీడీవో, మైనేనిలు అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతామని తెలిపారు. అలాగే కాపు కమ్యూనిటీ హాలు నిర్మాణం కూడా అర్ధంతరంగా నిలిచిపోవడంతో ఆ నిర్మాణాన్ని కూడా పరిశీలించి ప్రతిపాదనలు పంపుతామని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

పట్టభద్రులంతా ఓటర్లుగా నమోదు కావాలి

బాపట్ల, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : పట్టభద్రులంతా ఓటర్లుగా నమోదు కావాలని అధ్యాపకుడు లగడపాటి వేణుగోపాల్ కోరారు. బీసీ సంఘాల జాతీయనాయకులు ఉప్పాల మురళితో కలిసి శుక్రవారం ఆయన బాపట్ల పట్టణంలో పర్యటించారు. కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా తాను పోటీ చేస్తున్నానని తెలిపారు. ప్రజాసమస్యలు పట్టని పార్టీలకు దూరంగా ఉంటూ స్వతంత్రంగా తనకు మద్దతు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో జి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు భట్టిప్రోలులో పల్లె పండుగ

భట్టిప్రోలు, (కొల్లూరు) అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రం భట్టిప్రోలులో శనివారం పల్లె పండుగ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక విఠలేశ్వర్‌నగర్‌లో రూ.60 లక్షల ఉపాధి హామీ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు భూమిపూజ చేస్తారని కార్యక్రమానికి టీడీపీ కూటమి నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని పిలుపునిచ్చారు.

విశ్వనాథ సత్యనారాయణకు నివాళి

బాపట్ల, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : వెయ్యి పడగల పుస్తకం, రామాయణ కల్పవృక్షం కావ్యం ద్వారా వినుతికెక్కిన కవిసామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ అని సాహితిభారతి అధ్యక్షుడు రావూరి నరసింహవర్మ అన్నారు. విశ్వనాథ సత్యనారాయణ 48వ వర్ధంతి సభలో శుక్రవారం సాహితిభారతి కోశాధికారి ఆదంషఫీ, ఉపాధ్యక్షుడు మర్రి మాల్యాద్రిరావులు మాట్లాడుతూ విశ్వనాథ సత్యనారాయణ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆస్థాన కవిగా తన సాహిత్యసేవలందించారన్నారు. శనివారం సాయంత్రం రచయిత మాల్యాద్రిరావు రచించిన తొలిపంట కవితా సంపుటి ఆవిష్కరణ సభ శ్రీ భావపురి సీనియర్ సిటిజన్ కార్యాలయంలో నిర్వహించటం జరుగుతుందని తెలిపారు.

చీటిపాట పేరిట కుచ్చుటోపి

బాపట్ల, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : చీటిపాట పేరిట 3 లక్షల 80 వేల రూపాయలు కట్టించుకొని సదరు వ్యక్తికి కుచ్చుటోపి పెట్టిన సంఘటన బాపట్లలో జరిగింది. పట్టణ ఎస్సై విజయ్‌కుమార్ తెలిపిన వివరాలు ప్రకారం పట్టణంలోని షరాఫ్‌బజారుకు చెందిన కలవకొల్లు శ్రీనివాసరావు స్నేహితుల ద్వారా పరిచయమైన రామకృష్ణపురంనకు చెందిన వినుకొండ శ్రీనివాసరావు వద్ద చీటిపాట వేశాడు. మొత్తం 3 లక్షల 80 వేలు కట్టిన తర్వాత ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారంటూ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

మురుగు కాల్వలో వ్యక్తి మృతి

కర్లపాలెం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని పెదగొల్లపాలెం గ్రామపంచాయతీ మార్పుచెన్నాయవారిపాలెం గ్రామానికి చెందిన కాగిత దావీదు (62) శుక్రవారం ప్రమాదవశాత్తు మర్రికట్టవ గ్రామంలోని మురుగుకాల్వలో దిగి మృతి చెందాడు. సంఘటన గురించి తెలుసుకున్న స్థానికులు మృతదేహాన్ని బయటకు తీశారు.

బాపట్ల వార్తలు

◆ బాపట్ల ◆ వేమూరు ◆ రేపల్లె

లీకేకదా అని వదిలేస్తే.. మెయిన్ పైపు పగిలిపోయింది

● రెండు రోజులు నిలిచిన తాగునీటి సరఫరా


పగిలిన మెయిన్ పైపులైన్ మరమ్మతు పనులు చేపట్టేందుకు తవ్వుతున్న మున్సిపల్ కార్మికులు

బాపట్ల, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : పట్టణ ప్రజలకు తాగునీరు సరఫరా చేసే మెయిన్ పైపులైన్ పగిలిపోయింది. దీనివల్ల శుక్రవారం తాగునీటి సరఫరా నిలిచిపోయింది. వాటర్‌ట్రీట్‌మెంట్‌ప్లాంట్ నుంచి వచ్చే మెయిన్‌పంపింగ్ పైపులైన్‌కు జీబీసీ రోడ్డులోని మూర్తిరక్షణ్‌నగర్ దగ్గర వ్యవసాయ కళాశాల క్షేత్రం ప్రహరీ పక్కనే కొద్దిరోజులుగా లీకులు ఏర్పడి నీరు బయటకొస్తున్నది. భారీవర్షాలతో అధికారులు, సిబ్బంది లీకులను గుర్తించలేకపోయారు. పైపులైన్ లీకు ఏర్పడి వస్తున్న నీరు వర్షపునీరు అనుకొని అశ్రద్ధ చేశారు. దీంతో లీకులు ఎక్కువై మెయిన్ పైపులైన్ గురువారం పగిలిపోయింది. అధికారులు గుర్తించేలోపు అంతా అయిపోయింది. ఓవర్‌హెడ్ ట్యాంక్‌లకు నీరు ఎక్కించక ముందే సరఫరాను నిలిపివేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో శుక్రవారం తాగునీటి సరఫరా నిలిచిపోయింది. ట్యాంక్‌లో అప్పటికి ఉన్న నీటిని సరఫరా చేయగా కేవలం 20 నిమిషాలకు ముందుగా పరిసరప్రాంత ప్రజలకే సరిపోయింది. శివారు ప్రాంత పట్టణ ప్రజలు నీటి కోసం నానా ఇబ్బందులు పడ్డారు. జగనన్నకాలనీలకు ట్యాంకర్లతో తాగునీటిని సరఫరా చేసేవారు ప్రస్తుతం పైపులైన్ పగిలి తాగునీరు సరఫరా కావటంలేదు. ఈ విధంగా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించటం వల్ల లీకు కాస్త పెద్దదై పైపులైన్ పగిలి నష్టం జరిగింది. ఈవిషయమై మున్సిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డిని వివరణ కోరగా శనివారం కూడా పట్టణంలో తాగునీటి సరఫరా జరగదని చెప్పారు. మున్సిపల్ సిబ్బంది పైపులైన్ మరమ్మతులు చేసేందుకు చర్యలు చేపట్టారు. మరమ్మతులు చేసేందుకు గుంత తవ్వితే పైపులోనీరు బయటకొచ్చి కార్మికులు ఇబ్బందులు పడుతున్నారు. దీనివల్ల మరమ్మతులు చేయటంలో తీవ్ర జాప్యం జరిగే అవకాశం ఉంది. మరమ్మతులు ఎప్పటికి పూర్తిఅవుతాయో చెప్పలేని పరిస్థితి. ఇదిలా ఉండగా మున్సిపల్ డీఈ కె.శ్రీనివాసరావు బదిలీపై తెనాలి వెళ్ళారు. ఆయన స్థానంలో డీఈగా కృష్ణారెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు.

గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం

● అనగాని శివప్రసాద్


నగరంలో సీసీరోడ్లకు శంకుస్థాపన చేస్తున్న శివప్రసాద్

నగరం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల అభివృద్ధే ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ అన్నారు. నగరం గ్రామంలో పల్లెపండుగలో భాగంగా శుక్రవారం రహదారులకు భూమిపూజ, శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెవెన్యూశాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ సహకారంతో నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధి కోసం కోట్లాదిరూపాయలు నిధులు తెచ్చారన్నారు. ప్రతి పంచాయతీలో రూ.20 లక్షలుపైనే నిధులు వెచ్చించి ఆయా గ్రామాల్లో రహదారులను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. గత జగన్ పాలనలో ఒక్క గ్రామంలో కూడా రహదారులను అభివృద్ధిపరిచిన దాఖలాలు లేవని కూటమి ప్రభుత్వం ఏర్పడి 130 రోజులలోపే గ్రామాలు అభివృద్ధిబాట పడుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాంచారయ్య, ఎంపీడీవో శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ మేకా వెంకటశివరామకృష్ణ, టీడీపీ నాయకులు లుక్కా గుడారంకయ్య, పిన్నిబోయిన చింతారావు, సమ్మెట చిన్నకేశవులు, జనసేన పార్టీ నియోజకవర్గ కన్వీనర్ మత్తి భాస్కరరావు పాల్గొన్నారు.

● రేపల్లె, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి) : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గ్రామాల అభివృద్ధి కోసం ప్రత్యేక దృష్టిసారించారని టీడీపీ మండల అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ అన్నారు. చెరుకుపల్లి మండలం నడింపల్లి గ్రామపంచాయతీలో పల్లెపండుగ పంచాయతీ వారోత్సవాలుకార్యక్రమంలోభాగంగా సీసీ రహదారులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో పంచాయతీలకు కేటాయించిన నిధులనే జగన్మోహన్‌రెడ్డి దారిమళ్ళించి కోట్లాది రూపాయలను దోచుకుతిన్నారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మొహమాటం రాధాకృష్ణమూర్తి, ఉప్పాల సాంబశివరావు, ఈవోపీఆర్డీ శ్రీనివాసరావు, ఏఈ సేనానాయక్, సెక్రటరీ మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.


సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న టీడీపీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు సుధాకర్ తదితరులు

● వేమూరు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజాహిత పాలన తో ముందుకు నడుస్తోందని బాపట్ల పార్లమెంటరీ స్థాయి టీడీపీ ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు దొప్పలపూడి సుధాకర్ పేర్కొన్నారు. పల్లె పండుగ పంచాయితీ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని బలిజేపల్లిలో రూ.20 లక్షలతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామాల అభివృద్ధి కోసం ప్రజల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్, ఎంతగానో శ్రమిస్తున్నారన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బొజ్జా వెంకాయమ్మ, ఈవోపీఆర్డి శేఖర్, ఇన్‌చార్జి కార్యదర్శి సింధూజ, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్ జగన్, గ్రామ టీడీపీ అధ్యక్షులు నిజాంపట్నం సత్యనారాయణ, మాజీ ఎంపీటీసీ బెల్లంకొండ వెంకటేశ్వర్లు, టీడీపీ నాయకులు కోగంటి విశ్వం, పరిశా సాంబశివరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. వరహాపురంలో శుక్రవారం సర్పంచ్ యల్లమాటి స్వాతి రూ.15 లక్షల నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్లకు శంకుస్థాపనలు చేశారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డి శేఖర్, నాయకులు పోలు ప్రసాద్, కన్నెగంటి వెంకటరమణ, వేమూరి వెంకట్, తుమ్మల శ్రీనివాసరావు, చొప్పర శేఖర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

● కొల్లూరు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : మూడు గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమాన్ని అధికారులు నిర్వహించారు. శుక్రవారం మండల పరిధిలోని కిష్కిందపాలెం, తిప్పలకట్ట, దోనేపూడి గ్రామాల్లో ఉపాధి హామీ పథకం నిధులు రూ.45 లక్షలతో సీసీ రోడ్లకు టీడీపీ మండల అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ శంకుస్థాపన చేశారు. కిష్కిందపాలెం, తిప్పలకట్టలో రూ.10 లక్షలు చొప్పున, దోనేపూడిలో రూ.25 లక్షలతో సీసీ రోడ్లు నిర్మించనున్నట్లు ఎంపీడీవో నరసింహారావు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో ఏపీవో లక్ష్మి, పీఆర్ఏఈ చావా పాపారావు, ఈవో మల్లికార్జున, సర్పంచ్‌లు నీలాంబరం, వాగోలు గౌతమి, టీడీపీ నాయకులు జీఎల్‌జీ భగవాన్, వెనిగళ్ల మహేష్, నిమ్మగడ్డ అనీల్, సుంకర శ్రీను, బోయపాటి తేజ, నర్రా మధు, రావుల రమేష్, బసవయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


కిష్కిందపాలెంలో సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేస్తున్న మురళీకృష్ణ, ఎంపీడీవో

● భట్టిప్రోలు, (కొల్లూరు), అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : ఐదు గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించారు. మండల పరిధిలోని ఓలేరు గ్రామంలో రూ.25 లక్షలు, చింతమోటులో రూ.20 లక్షలు, పెదపులివర్రులో రూ.20 లక్షలు, వెల్లటూరులో రూ.30 లక్షలతో సీసీ రోడ్లకు ఎంపీపీ లలితకుమారి, జడ్పీటీసీ ఉదయభాస్కరి శంకుస్థాపనలు చేశారు. పెదలంకలో రూ.30 లక్షలతో క్యాటిల్‌షెడ్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఉపాధి హామీ నిధులతో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలని ఎంపీపీ, జడ్పీటీసీలు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమణ, ఈవోపీఆర్డీ ఉషారాణి, ఏపీవో శివపార్వతి, సర్పంచ్‌లు మేరుగ రంగారావు, వేములపల్లి మల్లిక, సజ్జా రవి, ఎంపీటీసీ నీలా సాంబయ్య, ఉషారాణి, గుమ్మడి శంకరరావు, చంటి, కార్యదర్శి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


● కర్లపాలెం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : గ్రామాల అభివృద్ధి కోసమే పల్లెపండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నల్లమోతువారిపాలెం గ్రామ ఎంపీటీసీ తాండ్ర సాంబశివరావు అన్నారు. గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శుక్రవారం ఆయన భూమి పూజ చేశారు. నల్లమోతువారిపాలెం గ్రామాభివృద్ధికి రూ.15 లక్షల నిధులను కేటాయించటం జరిగిందన్నారు. దీనికి సహకరించిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ ఐనంపూడి శ్రీనివాసరావు, సెక్రటరి పి.వెంకటేశ్వరరావు, ఏపీవో మహేష్, టెక్నికల్ అసిస్టెంట్ శివయ్య గ్రామపెద్దలు మాడా శ్రీనివాసరావు, గోపి, చిన్న, బ్రహ్మయ్య, సచివాలయసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

● బాపట్లరూరల్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల మండలం కంకటపాలెం గ్రామంలో పల్లెపండుగ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్లకు శుక్రవారం బాపట్ల ఎంపీడీవో బి.బాబురావు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్ఆర్‌జీఎస్ నిధులు రూ.21 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేయటం జరిగిందని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ డీఈఈ రాజన్న, పంచాయతీ ఏఈ మోహనరావు, ఈవోపీఆర్డీ పులి శరత్‌బాబు, టీడీపీ మహిళానాయకురాలు మానం విజేత, నాగమల్లేశ్వరరావుపాల్గొన్నారు.

మునగాకుతో అత్యధిక పోషకాలు


బాపట్లలో ర్యాలీ నిర్వహిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

బాపట్ల, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : మునగాకు తింటే అత్యధిక పోషకాలు లభిస్తాయని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎస్.పద్మావతి తెలిపారు. పట్టణంలోని దేవుని మాన్యం అంగన్‌వాడీ కేంద్రంలో మునగాకుపై ప్రజలకు శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మునగాకు తింటే 300వ్యాధులను దూరం చేస్తుందని చెప్పారు. అనంతరం మునగాకుతో తయారు చేసిన వంటకాలను ప్రజలకు చేసి చూపించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు ఎస్.శివపార్వతి, డి.పద్మావతి, అంజలి, నాగమణి, లక్ష్మమ్మ, సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు.


కార్యక్రమంలో మాట్లాడుతున్న సీడీపీవో సుచరిత్ర

● రేపల్లె, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి) : మునగాకులో ఉండే పోషక విలువలు ఎంతో ఉపయోగపడతాయని, గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా మునగాకును తీసుకోవటం వల్ల హిమోగ్లోబిన్ శాతం పెంపొందుతుందని సీడీపీవో సుచరిత్ర అన్నారు. ఒకటవ వార్డులో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం మునగాకు పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ షుగర్‌లెవల్స్ కంట్రోల్ చేయటంతోపాటు థైరాయిడ్‌ను రెగ్యులేట్ చేసే గుణం మునగాకు ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ శివజ్యోతి, అంగన్‌వాడీ కార్యకర్తలు సింగం వాణిశ్రీ, కె.పద్మావతి, డి.శివపార్వతి, కృష్ణవేణి, మాధవి, షంషున్నీసా, గర్భిణులు, బాలింతలు, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

● అమృతలూరు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : మునగాకుతో ప్రయోజనాలు అమోఘం అని సూపర్‌వైజర్ అమృతవాణి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అంగన్‌వాడీ సెంటర్‌లో సామాజికి వేడుకల్లో బాగంగా మునగాకుతో వంటకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సూపర్‌వైజర్ మాట్లాడుతూ మునగాకు తీసుకోవడం ద్వారా ఎముకల పుష్టి తయారు అవుతాయన్నారు. కార్యక్రమంలో కార్యకర్తలు దుర్గ, భాగ్యలక్ష్మీ, గోవిందమ్మ,రాణి, జయశ్రీ, తదితరులు పాల్గొన్నారు.

● కొల్లూరు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : మునగాకుతో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని సీడీపీవో విజయలక్ష్మి అన్నారు. కొల్లూరు అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ, మునగాకు వల్ల ముఖ్యంగా కాల్షియం పెరిగి విటమిన్లు అందుతాయని అన్నారు. అనంతరం యాప్‌ల వినియోగంపై కార్యకర్తలకు శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో ఏసీడీవో విజయరాణి తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే ఆరోగ్యకర జీవితం

చుండూరు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : బాల్యం నుండి సరైన పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవితం పొందవచ్చునని దుగ్గిరాల జాగృతి భారత్ ట్రస్ట్, కుమార్ పంప్స్ ప్రతినిధులు అన్నారు. శుక్రవారం యడ్లపల్లిలోని ఆలపాటి వెంకట్రామయ్య ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు ఈ సంస్థ ఆధ్వర్యంలో న్యూట్రిషన్‌తో కూడిన ఆహార పదార్థాలు, బిస్కెట్లు అందించారు. జాగృతి భారత్ ట్రస్ట్ అధినేత పసుపులేటి గణేష్, కుమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రహ్మణ్యంలు పాఠశాల విద్యార్థులకు బలవర్ధకమైన ఆహార పదార్థాలు అందించడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుర్రా శ్రీనివాసరావు, సంస్థల ప్రతినిధులు అన్వేష్, అక్కల రమేష్, పాఠశాల అభివృద్ధి కమిటీ సభ్యులు, సతీష్, రావి సాయిబాబా, మహ్మద్ రఫీవుల్లా, తదితరులు పాల్గొన్నారు.

పాలియేటివ్ కేర్‌పై అవగాహన ర్యాలీ

బాపట్ల, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : ప్రపంచ పాలియేటివ్ కేర్ వారోత్సవాలు శుక్రవారంతో ముగిశాయి. ముగింపు సందర్భంగా వైద్య, ఆరోగ్య సిబ్బంది పురవీధులలో ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమాన్ని డీఎంఅండ్‌హెచ్‌వో డాక్టర్ ఎస్.విజయమ్మ ప్రారంభించి మాట్లాడుతూ పాలియేటివ్‌కేర్ ప్రధానంగా క్యాన్సర్ రోగగ్రస్తులకు బాధ తెలియకుండా సేవ చేయటానికి, వారి కుటుంబ సభ్యులకు ఉపశమనం కలిగించటం ముఖ్యమన్నారు. వృద్ధాప్యంలో ఉన్నవారిని రోగనిర్ధారణతో సంబంధం లేకుండా సేవలందించటం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యూనైజేషనాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు, డి.మరియమ్మ, సిబ్బంది పాల్గొన్నారు.

పూర్తి స్థాయిలో ప్రారంభం కాని మద్యం దుకాణాలు

● కొన్ని చోట్ల నిబంధనలకు తిలోదకాలు

వేమూరు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : వేమూరు నియోజకవర్గంలో మద్యం దుకాణాలు పూర్తి స్థాయిలో ప్రారంభానికి నోచుకోలేదు. ఐదు మండలాల పరిధిలో 17 దుకాణాలకు గాను మూడు దుకాణాలు ప్రారంభించలేదు. రేపల్లె సర్కిల్ పరిధిలోని భట్టిప్రోలులో ఐదు షాపులకు నాలుగు షాపులు, వేమూరు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో వేమూరులో మూడు షాపులకు రెండు, కొల్లూరులో నాలుగు షాపులకు మూడు, చుండూరులో మూడు షాపులు, అమృతలూరులో రెండు దుకాణాలలో మద్యం విక్రయాలు జరుగుతున్నాయి. భట్టిప్రోలు, కొల్లూరు, వేమూరులో ఒక్కో దుకాణం తెరుచుకోకపోవడానికి ప్రధాన కారణం రహదారికి 220 మీటర్ల దూరం నిబంధనకు తోడు అనువైన ప్రదేశంలో దుకాణాలు అందుబాటులో లేకపోవడం కారణంగా లీజుదారులు పేర్కొంటున్నారు. తాత్కాలిక పర్మిట్ల పేరుతో వేమూరు, కొల్లూరు, భట్టిప్రోలు మండలాల్లో మాత్రం ఆర్ అండ్ బీ రహదారికి 220 మీటర్లు లోపుగా దుకాణాలు ఏర్పాటు చేశారు. నిబంధనలకు విరుద్ధంగా షాపుల ఏర్పాటుపై దుకాణదారుల నుంచే విమర్శలు వస్తున్నాయి. నవంబరు 1వ తేదీ నుంచి ఆయా దుకాణాలు కూడా నిబంధనలకు అనుగుణంగా ఏర్పాటు చేసేందుకు కూడా సిద్ధమయ్యారని తెలుస్తోంది. వేమూరు మండలంలో మూడు దుకాణాల్లో ఓ దుకాణం మండల పరిధిలోని చావలిలో ఏర్పాటు చేసేందుకు లీజుదారు సిద్ధం కాగా గ్రామస్తుల నుంచి వ్యతిరేకత రావడంతో దుకాణం ఏర్పాటును విరమించుకున్నారు.

బాధితుడికి ముఖ్యమంత్రి సహాయనిధి ఎల్‌వోసీ అందజేత


ఎల్‌వోసీ అందజేస్తున్న ఎమ్మెల్యే ఆనందబాబు

అమృతలూరు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ప్యాపర్రు గ్రామానికి చెందిన షేక్ బాజీ వినికిడి సమస్యతో ఇబ్బంది పడుతున్నాడు. దీంతో మిషన్ కొనుగోలు నిమిత్తం రూ.2 లక్షల 50 వేల రూపాయలు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్‌వోసీను బాజీ తల్లిదండ్రులకు వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తన క్యాంపు కార్యాలయంలో అందజేశారు. కార్యక్రమంలో పల్లంపాటి బాలాజీ తదితరులు ఉన్నారు.

వరద బాధితులకు సీపీఎం సాయం


బాధితులకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేస్తున్న సీపీఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు, రమాదేవి తదితరులు

భట్టిప్రోలు, కొల్లూరు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : వరద ప్రభావిత గ్రామాల్లో సీపీఎం నాయకులు తమ వంతు సాయం అందించారు. కొల్లూరు, భట్టిప్రోలు మండలాల్లోని పెదలంక, తిప్పలకట్ట గ్రామాల్లో రూ.2.40 లక్షలు విలువ చేసే దుప్పట్లు, చీరలను 800 బాధిత కుటుంబాలకు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం రాష్ట్ర కార్యదర్శి ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ, కృష్ణానదికి వచ్చిన భారీ వరద కారణంగా లంక గ్రామాల్లోని ప్రజలు పూర్తిగా నష్టపోయారన్నారు. విజయవాడ తరహాలో ఇక్కడ కూడా ఒక్కో కుటుంబానికి రూ.25 వేలు నష్టపరిహారం ప్రభుత్వం అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తీసుకు వచ్చిన ఉచిత ఇసుక, మద్యం పాలసీలు, గత ప్రభుత్వం అమలు చేసిన విధంగానే ఉన్నాయని అన్నారు. సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.రమాదేవి మాట్లాడుతూ, లంక గ్రామాల్లో డ్వాక్రా రుణాలు రద్దు చేయాలని మండల కార్యాలయాల వద్ద వినతులు అందించినా అధికారులు పట్టనట్లు వ్యవహరిస్తున్నారన్నారు. ప్రభుత్వ అధికారులు డ్వాక్రా రుణాల రద్దుపై స్పందించకపోతే ప్రజలందరూ ఆందోళనకు సిద్దపడాలని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి సీహెచ్ గంగయ్య, కృష్ణమోహన్, సీహెచ్ మణిలాల్, మండల నాయకులు మురుగుడు సత్యనారాయణ, నాగరాజు, వేములపల్లి వెంకట్రామయ్య, బీఎల్‌కె ప్రసాద్, బొనిగల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు జీవితంలో స్థిరపడేందుకు కృషి

● నగరం ఎస్వీఆర్ఎం కళాశాల కరస్పాండెంట్



సమావేశంలో మాట్లాడుతున్న వల్లభనేని బుచ్చయ్యచౌదరి

నగరం, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): మారుమూల ప్రాంతంలో లాభనష్టాలను బేరీజువేసుకోకుండా పేద విద్యార్థులకు విద్యను అందించటంతోపాటు జీవితంలో స్థిరపడే విధంగా వృత్తి వైపు నడిపించేందుకు నగరం ఎస్వీఆర్ఎం కళాశాల ఎప్పుడూ కృషి చేస్తుందని కళాశాల కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్యచౌదరి అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, వెలగపూడి రామకృష్ణ స్మారక మెమోరియల్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం జాబ్‌మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు ప్రముఖ కంపెనీలైన టాటా క్యాపిల్స్, అరవిందో ఫార్మసీ, ఎంయూ ఫైనాన్స్, మాస్టర్‌మైండ్స్ ప్రతినిధులు హాజరయ్యారన్నారు. 173 మంది నిరుద్యోగులు హాజరుకాగా 77 మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారని తెలిపారు. కంపెనీల ప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అకాడమీ డైరెక్టర్ వి.వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ ఎ.హరికృష్ణ, ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్ వైపీ సామంది, సీహెచ్ రవికుమార్, ఎం.పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపై జంతుకళేబరం.. పక్కనే వ్యర్థాలు

● దుర్వాసనతో ప్రయాణికుల ఇబ్బందులు


పట్టణంలోని జమ్ములపాలెం రోడ్డుపై పడేసిన జంతుకళేబరం

బాపట్ల, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : బాపట్ల పట్టణంలోని జమ్ములపాలెం రోడ్డుకు ఇరువైపుల వ్యర్థాలు పడేస్తున్నారు. దీనివల్ల పక్కనే ఉన్న కాల్వలలోకి వ్యర్థాలు కొట్టుకుపోయి నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారుతున్నాయి. రోడ్డుపై రాకపోకలు సాగించేవారు దుర్గంధంతో ముక్కుమూసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. శుక్రవారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తులు జంతుకళేబరాన్ని తీసుకొచ్చి రోడ్డుపైన వదిలేసి వెళ్ళారు. దీంతో ఆ రోడ్డులో రాకపోకలు సాగించే ప్రయాణికులు, పొలాలకు వెళ్ళే రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై శానిటరి ఇన్‌స్పెక్టర్ కరుణను వివరణ కోరగా కళేబరం తీయించి వ్యర్థాలు వేయకుండా చర్యలు చేపడుతామన్నారు.

నిబంధనలకు అనుగుణంగా దీపావళి షాపులు ఏర్పాటు చేసుకోవాలి

● రేపల్లె డీఎస్పీ శ్రీనివాసరావు


చెరుకుపల్లిలో దీపావళి షాపుల గోడౌన్‌లను పరిశీలిస్తున్న డీఎస్పీ శ్రీనివాసరావు

రేపల్లె, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : దీపావళి సందర్భంగా టపాసుల దుకాణాల యజమానులు తప్పనిసరిగా అనుమతులు తీసుకుని ఏర్పాటు చేసుకోవాలని రేపల్లె డీఎస్పీ ఎ.శ్రీనివాసరావు అన్నారు. చెరుకుపల్లిలోని దీపావళి మందుగుండు సామగ్రి గోడౌన్స్‌ను శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ షాపుల వద్ద తప్పనిసరిగా నీరు, ఇసుక ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. పోలీస్, రెవెన్యూ, ఫైర్ అధికారుల వద్ద తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలన్నారు. హైవే రహదారి వెంట దీపావళి మందుగుండు సామగ్రి దుకాణాలను పెట్టరాదని సూచించారు. దుకాణాలను ఏర్పాటు చేసుకునేందుకు అనువైన ప్రాంతాన్ని చూసి చెబుతామని, ఆయా స్థలాల్లో షాపులు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎస్ఐ అనిల్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

పాడి పరిశ్రమ అభివృద్ధికి హెరిటేజ్ సంస్థ చేయూత


పాల క్యాన్లు పంపిణీ చేస్తున్న హెరిటేజ్ సీఈవో శ్రీదీప్‌కేశవన్ తదితరులు

భట్టిప్రోలు, (కొల్లూరు), అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : పాడి పరిశ్రమ అభివృద్ధికి హెరిటేజ్ సంస్థ చేయూత అందిస్తున్నట్లు సీఈవో శ్రీదీప్ కేశవన్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రాచూరు పాల కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన పాడి రైతుల అవగాహన సదస్సులో సీఈవో పాల్గొని మాట్లాడుతూ, 10 రాష్ట్రాల్లో పది వేల గ్రామాల్లో హెరిటేజ్ సంస్థ రెండు లక్షల లీటర్ల పాలను సేకరిస్తుందన్నారు. తమ సంస్థకు పాల సరఫరా చేసిన పశు పోషకులకు పది రోజులకు ఒకసారి వారి ఖాతాల్లో నగదు జమ చేయడం జరుగుతుందన్నారు. అలాగే పశువులతో పాటు పోషకులకు కూడా రూ.2 లక్షల బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు చెప్పారు. అనంతరం పశు పోషకులకు పాల క్యాన్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రొక్యూర్‌మెంట్ హెడ్ రామమోహనరావు, జోనల్ హెడ్ దివాకర్, రీజనల్ హెడ్ నాగఅప్పారావు, భట్టిప్రోలు యూనిట్ ఇన్‌చార్జి ఖాదర్‌వలి, సూపర్‌వైజర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఊరే వృద్ధాశ్రమం

ఉద్యోగాల కోసం పిల్లలు వలస
అక్కడ ఇమడలేక.. ఇక్కడ ఉండలేక
గ్రామాల్లో ఒంటరిగా పండుటాకులు





గుంటూరు సిటీ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): మా పిల్లలు బాగా చదువుకోవాలి.. మంచి ఉద్యోగం సాధించాలి.. విదేశాల్లో స్థిరపడాలి. మంచి స్థాయిలో ఉండాలి. ఇవీ పిల్లల విషయంలో తల్లిదండ్రుల కలలు. ఆశలు. ఆ కలలు సాకారం అయ్యాక అమ్మానాన్నల పరిస్థితి ఏమిటి. పిల్లలు బాగా చదువుకుని విదేశాలకు వెళ్తున్నారు బాగానే ఉంది. మరి ఊర్లో ఉంటున్న అమ్మానాన్నలు ఏమవుతున్నారు. ఎటూ వెళ్లలేక.. ఒంటరిగా ఉండలేక.. అందనంత ఎత్తుకు ఎదుగుతున్న పిల్లలను అందుకోలేక.. పిల్లలు వెళ్లిన దారుల వెంట వెళ్లలేక.. ఉన్న ఊరులో వారి కోసం ఏళ్లుగా ఎదురు చూస్తూ ఉసూరుమంటున్నారు. అటువంటి తల్లిదండ్రులు ఎక్కువ మంది ఉన్న ఒక గ్రామమే గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలంలోని అన్నవరం. ఇక్కడ అన్నిటికీ సమృద్ధే.. ఊరిలో ఉన్న అమ్మానాన్నలకు అన్నీ ఉన్నాయి. ఒక్క పిల్లల సాంగత్యం తప్ప. ఈ ఊరిని చూశాక.. ఒంటరిగా ఉన్న పెద్ద వాళ్ళ కథలు.. గాథలు విన్నాక.. పిల్లలు పెద్ద వాళ్లు కావాలని కోరుకోవాలి కానీ మరీ అందనంత దూరం వెళ్లాలని మాత్రం కాదని అర్థమవుతోంది. ఇది ఒక్క అన్నవరం గ్రామంలో మాత్రమే కాదు. పరిశీలిస్తే ఉమ్మడి గుంటూరు జిల్లాలోని చాలా గ్రామాల్లో ఇదే పరిస్థితి కనిపిస్తోంది. అన్నవరంలో సుమారు 450 కుటుంబాలు ఉంటాయి. ఇంటికి ఒకరిద్దరు అమెరికా, హైదరాబాద్, బెంగళూరు తదితర ప్రాంతాల్లో ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. పిల్లలు రెక్కలొచ్చిన పక్షుల్లా వెళ్ళిపోతే వృద్ధ తల్లిదండ్రులు ఒంటరిగా మిగిలిపోయారు. వారికి తినడానికి.. ఉండడానికి కొదవ లేదు. ఏదైనా ఇబ్బంది వచ్చినప్పుడే అవస్థలు. ఆప్యాయంగా పలకరించే వాళ్లు లేరన్న దిగులు. అన్ని ఇళ్లలో ఇదే పరిస్థితి.

పాపం పండుటాకులు..

అన్నవరంలో ఓ వృద్ధ జంట దుస్థితి గురించి ఓ యువకుడు అనుభవం

నా బాల్య మిత్రుడు అమెరికాలో పెద్ద డాక్టర్. అంతులేని సంపద. పొద్దస్తమానం ఫోన్ చెయ్యడు. రెండు నెలలకు ఒకసారి అదీ అర్ధరాత్రి ఫోన్ చేసి అన్నవరంలో ఉన్న అమ్మా, నాన్న దగ్గరికి వెళ్లి రమ్మంటాడు. నేనూ వాడు పెదనందిపాడు స్కూల్లో పదో తరగతి వరకు కలిసి చదువుకున్నాం. ఇద్దరం మంచి మార్కులతో పాసైనా నా చదువు ముందుకు సాగలేదు. నాన్న చేతి కింద ఉండి వ్యవసాయం చేయాల్సి వచ్చింది. వాడేమో డాక్టర్ అయ్యాడు. వాడ్ని అమెరికా పంపడం వాళ్ల నాన్న కల. అది నెరవేరింది. కానీ వాళ్ళకి వీడు ఒక్కడే కావడం వల్ల ఒక వయస్సు వచ్చేటప్పటికీ ఇబ్బందులు మొదలయ్యాయి. తల్లి తండ్రులకు బీపీ, షుగరు, గుండెజబ్బులు. తరాలు తిన్నా తరగని ఆస్తులున్నాయి. కానీ ఏమీ లాభం. లేచినా, లేవక పోయినా ఆప్యాయంగా పలకరించే వాళ్లు లేరు. చుట్టాలు, బంధువులు ఉన్నారు. అయితే వారు రోజుల తరబడి అంటిపెట్టుకుని ఉండలేరుగా. అయినా ఎందరున్నా ఏమి లాభం. కడుపున పుట్టిన బిడ్డ పక్కన ఉంటే ఆ లెక్కే వేరు. అలా అని వీళ్లు అక్కడకి వెళ్లలేరు. పోనీ వాడు ఇక్కడికి రావాలన్నా కుదరదు. అందుకే నాకు వారిని చూసి వచ్చే పనిని పురమాయిస్తుంటాడు. ఆ పెద్దాయనికి పాలతాలికులు అంటే చాలా ఇష్టం. పెద్దమ్మకి బూందీ అంటే మక్కువ. కానీ చేసుకునే ఓపిక వారికి లేదు. పెద్దాయన చిన్న ముక్కాల పీట తెచ్చి వేస్తే పెద్దమ్మ దాని మీద కూర్చుని ఇద్దరికీ రెండు మెతుకులు వండుతుంది. నేను వెళ్ళేటప్పుడు వారికి ఇష్టమైన వాటిని ఇంట్లో చేయించి తీసుకువెళ్తే ఎంత ఇష్టంగా తింటారో. ఊర్లో వాళ్లందరికీ నా గురించి ఎంత గొప్పగా చెప్పుకుంటారు. దేవుడిచ్చిన కొడుకంటారు.

చనిపోయినా దిక్కులేదు..



గ్రామంలో ఇటీవల ఓ మధ్య వయస్కురాలు అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె పిల్లలు అమెరికాలోనే ఉన్నారు. వాళ్లు రావడానికి కుదరలేదు. దీంతో దూరపు బంధువులే దహన సంస్కారాలు పూర్తి చేశారు. ఇది జరిగాక ఇంటినట్టిపెట్టుకుని ఉన్న పెద్దలకు దిగులు మొదలైంది. అయినా ఏం చేస్తారు.. పిల్లలు సంపాదన కోసం బయటకు వెళ్లక తప్పదు.

పండుగా.. పబ్బం..

దసరా పండుగకు కొందరు గ్రామానికి వచ్చారు. పెద్దల్లో సంబరం. అయితే ఆ ఉత్సాహం కొద్దిరోజులే. వచ్చేంత వరకు రావడంపై ధ్యాస.. వెళ్లేంత వరకు వెళ్లడం మీద ధ్యాస. గడిపింది కొద్ది గంటలే అయినా సంవత్సరానికి సరిపడా జ్ఞాపకాలు. విదేశాల్లో ఉన్న వాళ్ళు మాత్రం రాలేక పోయారు. కుదిరితే సంక్రాంతికి వస్తామని చెప్పారు. ఇంకేముంది ఇక్కడున్న అమ్మా నాన్న కి అప్పుడే పండుగ.



ఒంటరి బతుకు : గద్దె సింగయ్య, అన్నవరం

నేను ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేశా. భార్య, కుమార్తె ఉన్నారు. భార్య నాతో లేదు. ఉన్న కుమార్తెకు వివాహం జరిపించా. పెళ్లి కాకముందే పిల్ల మీద మనకి హక్కు. పెళ్లి అయితే వాళ్ల జీవితం వాళ్లది. ఒంటిరిగా ఒక్కడినే వండుకుంటా. మనవళ్లు అప్పుడప్పుడు వచ్చి పోతుంటారు. అప్పుడే ఒంటరి బతుకు అలవాటైంది. దేవుడు ఉంచిన వరకు ఇలా ఉండటమే.

పిల్లల దగ్గర ఉండలేము : పి ఎర్రయ్య, అన్నవరం



మా పిల్లలు టౌన్‌లో ఉంటారు. మేము మాత్రమే ఇక్కడ ఉంటాము. వాళ్ళ దగ్గర ఉండలేము. సొంత ఊరు అయితే పొద్దు పోతుంది. పట్టణంలో అలా కాదు. పిల్లలు మమ్మల్ని బాగా చూసుకుంటారు. వాళ్లే వచ్చి చూసి పోతారు. వయస్సు అయిపోయాక అన్నీ కావాలంటే దక్కవు మరి.



6 క్రస్ట్‌గేట్ల ద్వారా విడుదలవుతున్న నీరు

కొనసాగుతున్న నీటి విడుదల

● సాగర్ నుంచి ఆరు క్రస్ట్ గేట్ల ద్వారా దిగువకు..

మాచర్ల రూరల్, రెంటచింతల, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): శ్రీశైలం నుంచి నాగార్జున సాగర్‌కు వరద నీరు పోటెత్తుతుంది. దీంతో సాగర్ నుంచి దిగువనకు నీటి విడుదల మూడో రోజు శుక్రవారం కూడా కొనసాగింది. సాగర్ ప్రాజెక్ట్ అధికారులు శుక్రవారం ఆరు క్రస్ట్ గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. క్రస్ట్‌గేట్లను ఐదు అడుగుల మేర ఎత్తి 48,540 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. సాగర్ నీటి మట్టం 589.90 అడుగులు ఉంది. ఇది 311.74 టీఎంసీలకు సమానం. కుడి కాలువ ద్వారా 3371, ఎడమ కాలువ ద్వారా 6173, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం ద్వారా 29,556, క్రస్ట్‌గేట్ల ద్వారా 48,540, ఎస్ఎల్‌బీసీ ద్వారా 1800, ఎల్ఎల్‌సీ ద్వారా 400 మొత్తం ఔట్‌ఫ్లో 89,840 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. శ్రీశైలం నుంచి సాగర్‌కు ఇన్‌ఫ్లో 89,740 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది.

టెయిల్‌పాండ్ ప్రాజెక్టుకు భారీగా వరద

సత్రశాల వద్ద కృష్ణానదిపై నిర్మితమైన నాగార్జునసాగర్ టెయిల్ పాండ్ విద్యుత్ ప్రాజెక్టుకు ఎగువన ఉన్న సాగర్ నుంచి 75 వేల క్యూసెక్కుల వరద నీరొస్తున్నట్లు ఎస్ఈ కె.వెంకటేశ్వరరావు, ఈఈ సుబ్రహ్మణ్యం శుక్రవారం చెప్పారు. ప్రాజెక్టుకు చెందిన 4 గేట్లను 2 మీటర్లు, 2 క్రస్ట్‌గేట్లను 1.5 మీటర్ల మేర ఎత్తి 69 వేల క్యూసెక్కులు, రెండు యూనిట్ల ద్వారా విద్యుత్ తయారీ అనంతరం టీఆర్‌సీ(టేల్ రేస్ ఛానల్)ద్వారా 8420 మొత్తంగా 77420 క్యూసెక్కుల నీటిని పులిచింతలకు విడుదల చేస్తున్నామన్నారు. గురువారం అర్ధరాత్రి 12 గంటల వరకు 1.007 ఎంయూ(మిలియన్ యూనిట్లు) కరెంట్ తయారైందన్నారు. ప్రస్తుతం రిజర్వాయర్‌లో 75.50 మీటర్ల మేర నీరుండగా ఇది 7.080 టీఎంసీలకు సమానమన్నారు.

పారిశుధ్యం.. స్కూల్ మేనేజ్‌మెంట్లకే..

బడుల్లో మెరుగైన పరిశుభ్రతకు ప్రణాళిక
ప్రత్యేకంగా యాప్, ప్రతీ కమిటీకి గుర్తింపు సంఖ్య
ప్రతి బుధ, శుక్రవారాల్లో కమిటీ సభ్యుల పనుల పరిశీలన

గుంటూరు(విద్య), అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): పరిసరాల్లో చెత్తాచెదారాలు.. మరుగుదొడ్లలో దుర్వాసన.. అపరిశుభ్రత.. ఇదీ కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో పరిస్థితి. అధ్వాన పారిశుధ్యం మధ్యే విద్యార్థులు ఉదయం నుంచి సాయంత్రం వరకు ఉండాలి. మరుగుదొడ్లకు వెళ్లే పరిస్థితులు కూడా కొన్ని పాఠశాలల్లో ఉండేవి కావు. ఇక ఈ పరిస్థితుల నుంచి విద్యార్థులకు ఉపశమనం కలిగించేందుకు ప్రభుత్వం ప్రణాళిక రూపొందించింది. బడుల్లో పారిశుధ్యం మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు కార్యాచరణ సిద్ధం చేసింది. ఇప్పటి దాకా ఉపాధ్యాయులకు భారంగా మారిన పాఠశాలల పారిశుధ్య బాధ్యత ఇక యాజమాన్య కమిటీలకు అప్పగించింది. ఇందుకోసం ప్రత్యేకంగా ఓ యాప్‌ను రూపొందించింది. అదేవిధంగా ప్రతీ పాఠశాలకు ఒక గుర్తింపు సంఖ్యను కేటాయిస్తారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని 57 మండలాల్లో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలు 4233, జడ్పీ, ఉన్నత పాఠశాలలు 345 ఉన్నయి. ఆయా పాఠశాలల్లో పరిసరాలు, మరుగుదొడ్ల పరిశుభ్రతను ఇప్పటి వరకు ఉపాధ్యాయులు పర్యవేక్షించారు. ప్రత్యేకంగా యాప్‌ను రూపొందించి అందులో రోజుకు మూడు సార్లు మరుగుదొడ్ల ఫొటోలు అప్‌లోడు చేయాలని గత వైసీపీ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసి ఐదేళ్లు అమలు చేసింది. దీనిపై రాష్ట్రం వ్యాప్తంగా ఉపాధ్యాయులు తీవ్ర నిరసన వ్యక్తం చేసినా గత ప్రభుత్వం పట్టించుకోలేదు. అంతేకాకుండా గత ప్రభుత్వం పాఠశాలల యాజమాన్య కమిటీలను రద్దు చేసి తల్లి దండ్రుల పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేసింది. ఈ కమిటీలు నెలవారీ జరిగే సమావేశాల్లో పాల్గొని తీర్మానాలపై సంతకాలు చేయడం, ఉత్సవ విగ్రహాల్లా ఉండటం మినహా ఎటువంటి అధికారాలు, బాధ్యతలు ఉండేవికావు. ఈ నేపథ్యంలో ఇటీవల అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం యాజమాన్య కమిటీలను పునరుద్ధరించింది. ఇటీవల పాఠశాలల వారీగా ఎన్నికలు నిర్వహించి నూతన కమిటీలను కూడా ఏర్పాటు చేసింది. అంతేకాకుండా ఈ కమిటీలకు కొన్ని బాధ్యతల్ని అప్పగించడానికి కార్యాచరణ సిద్ధం చేసింది. ఇందులో భాగంగా ప్రతి బుధ, శుక్రవారాల్లో కమిటీ సభ్యులు పాఠశాలకు వచ్చి మరుగుదొడ్లు, ఇతర పారిశుధ్యం తదితరాలకు సంబంధించిన పనులను ఫొటోలు తీసి యాప్‌లో అప్‌లోడు చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఇందుకోసం ప్రత్యేకంగా ఒక్కో కమిటీకి ప్రత్యేక ఐడీ, పాస్‌వర్డ్ కేటాయించింది. ఒక్కో స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలో సగటున 15 నుంచి 20 మంది సభ్యులు ఉంటారు. వారితోపాటు సచివాలయ సంక్షేమ సహాయకులు పారిశుధ్య పర్యవేక్షణ పనుల్లో భాగస్వాములు కానున్నారు. స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చి యాప్‌లో పారిశుధ్య నిర్వహణ ఫొటోలు అప్‌లోడు చేసేలా ఏర్పాట్లు చేయనున్నారు. ఎక్కడైనా మరుగుదొడ్ల మరమ్మతులు, ఇతర సమస్యలు ఉంటే వెంటనే ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులకు నివేదించి సమస్యను పరిష్కరించేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ క్రమంలో పాఠశాలల్లో ప్రధానంగా ఉన్న పారిశుధ్య సమస్యకు పరిష్కారం లభించినట్లేనని అటు విద్యార్థులు, ఇటు ఉపాధ్యాయులు భావిస్తున్నారు.



పాఠశాలలో మూత్రశాలలు



సీఎం చంద్రబాబుతో ఎన్టీఆర్‌కి నివాళి అర్పిస్తున్న ఎంపీ శ్రీ కృష్ణదేవరాయులు



ఎమ్మెల్యేలు జీవీ ఆంజనేయులు, నక్కా ఆనందబాబు, కన్నా లక్ష్మీనారాయణ



ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర

అధినేతతో.. ప్రజాప్రతినిధులు

మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శుక్రవారం పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజకవర్గ ఇన్‌చార్జీలు, ఇతర ముఖ్య నేతలతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సమావేశమయ్యారు. వివిధ అంశాలకు సంబంధించి టీడీపీ అధినేత నేతలకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశానికి ఉమ్మడి గుంటూరు జిల్లా పరిధిలోని నేతలు హాజరయ్యారు.

-మంగళగిరి, ఆంధ్రజ్యోతి



ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మరెడ్డి



ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు









ఎమ్మెల్యేలు బూర్ల రామాంజనేయులు, నసీర్ అహ్మద్, భాష్యం ప్రవీణ్, గల్లా మాధవి, తెనాలి శ్రావణ్‌కుమార్

రెండో రోజు ఉత్సాహంగా అథ్లెటిక్స్ పోటీలు



వర్షంలోనూ.. పరుగులు



ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరుగుతున్న 35వ సౌత్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు రెండో రోజు శుక్రవారం ఉత్సాహంగా సాగాయి. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా క్రీడాకారులు పతకాల కోసం పరుగులు పెట్టారు. 200 మీటర్ల పరుగు, పది వేల మీటర్ల పోల్‌వాల్ట్, డిస్కస్‌త్రో, 400 మీటర్ల రిలే, జావలిన్ త్రో, 600 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ తదితర అంశాలలో పోటీలు జరిగాయి. పోటీల నిర్వహణ కార్యదర్శి ఏ.గౌతమ్ కిరణ్, వ్యాయామ విద్య డైరెక్టర్ ఆచార్య పీపీఎస్ పాల్‌కుమార్ పర్యవేక్షించారు.

-పెదకాకాని, ఆంధ్రజ్యోతి

గుంటూరు మీదగా శబరిమలకు భారత గౌరవ రైలు

గుంటూరు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): శబరిమల పుణ్యక్షేత్రానికి గుంటూరు మీదగా భారత గౌరవ రైలుని నడపనున్నట్లు ఐఆర్‌సీటీసీ ప్రకటించింది. నెంబరు. ఎస్‌సీజెడ్‌బీజీ32 (శబరిమల యాత్ర) కోడ్ రైలు నవంబరు 16వ తేదీన సికింద్రాబాద్ నుంచి ఉదయం 8 గంటలకు బయలుదేరి 10.40కి నల్గొండ, మధ్యాహ్నం 1 గంటకు పిడుగురాళ్ల, 2.45కి గుంటూరు, 3.25కి తెనాలికి చేరుకొని శబరిమలకు వెళుతుంది. యాత్రలో భాగంగా సన్నిధానంలో అయ్యప్పస్వామి దర్శనం, ఆ తర్వాత చొట్టానికర సందర్శన ఉంటుందన్నారు. మొత్తం నాలుగు రాత్రులు, ఐదు పగటిపూటల ప్రయాణం ఉంటుందని సంస్థ తెలిపింది. ఎకానమి, స్టాండర్డ్, కంఫర్ట్ క్లాసులు ఉంటాయని, యాత్ర పూర్తి వివరాల కోసం సీహెచ్ బాలాజీ(9281030714), ప్రవీణ్ నాయక్(9281495848)లను సంప్రదించాలని ఐఆర్‌సీటీసీ ఒక ప్రకటనలో తెలిపింది.

రెండు రైళ్ల రద్దు

మెయిన్‌టెనెన్స్ వర్కులు కారణంగా నవంబరు 1వ తేదీ నుంచి 30వ తేదీ వరకు నెంబరు. 07791 కాచీగూడ - నడికుడి, నెంబరు. 07792 నడికుడి - కాచీగూడ రైళ్లను రద్దు చేస్తున్నామని దక్షిణ మధ్య రైల్వే సీపీఆర్‌వో ఏ శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాగా నెంబరు. 17646 రేపల్లె - సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్‌ని నవంబరు 21, 22 తేదీల్లో 75 నిమిషాల ఆలస్యంగా బయలుదేరేలా రేపల్లెలో రీషెడ్యూల్ చేయడం జరిగిందన్నారు.

నేడు జ్యోత్స్న సంస్మరణ సభ

గుంటూరు సిటీ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : ప్రముఖ సామాజిక ఉద్యమకారిణి గుళ్ళపల్లి జ్యోత్స్న సంస్మరణ సభ శనివారం జరగనున్నట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. మంగళగిరి డీజీపీ కార్యాలయం సమీపంలోని సి.కె. కన్వెన్షన్ నందు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గుళ్ళపల్లి జ్యోత్స్న ఇటీవల రాజస్థాన్‌లో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సంగతి విదితమే. ఆమె ప్రముఖ న్యాయవాది, అల్ ఇండియా లాయర్స్ యూనియన్ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్,రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు సుంకర రాజేంద్ర ప్రసాద్ సతీమణి. జ్యోత్స్న విద్యార్థి దశ నుండి అభ్యుదయ భావాలతో పని చేస్తూ, సారా వ్యతిరేక ఉద్యమం, మహిళల హక్కుల కోసం, విద్యార్థినుల సమస్యలపై, సమానత్వం కోసం అనేక సంఘాలను ఏర్పాటు చేసి వారి అభ్యున్నతి కోసం పాటుపడ్డారు.

ఇంతవరకు... బోరుగడ్డ ముఖమే చూడలేదు

వైసీపీ నేతలు, బోరుగడ్డ మైండ్ గేమ్‌లో భాగంగానే నా పేరు వెల్లడి.. మాజీ మంత్రి, టీడీపీ నేత మోపిదేవి

గుంటూరు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : గత వైసిపి ప్రభుత్వ హయాంలో సోషల్ మీడియాలో అసభ్యకరమైన, దారుణమైన వ్యాఖ్యలతో ప్రతిపక్ష నేతలను, మహిళలను కించపరిచేలా పోస్టింగ్స్ పెడుతూ చెలరేగిన రౌడీషీటర్ బోరుగడ్డ అనిల్ కుమార్‌ను తాను ఒక్కసారి కూడా చూడలేదని మాజీ మంత్రి, టిడిపి నేత మోపిదేవి వెంకట రామారావు స్పష్టం చేశారు. బోరుగడ్డ అనిల్ కుమార్ ను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించిన సమయంలో తాను నాడు వైసిపి నేతలైన మోపిదేవి వెంకటరమణ, ఆయన సోదరుడితోపాటు లేళ్ళ అప్పిరెడ్డి ప్రోత్సహించినందునే వారిని తిట్టానని చెప్పాడు. అయితే బోరుగడ్డ అనిల్ పోలీసుల విచారణలో తన పేరు చెప్పడంతో ఆశ్చర్యానికి గురయ్యానని మోపిదేవి స్పష్టం చేశారు. ఏనాడు నేను అనిల్ ముఖమే చూడలేదని స్పష్టం చేశారు. నేను వైసీపీని వీడి టీడీపీలో చేరడం ఇష్టం లేని వారే అనిల్ తో తన పేరు చెప్పించి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. తాను వైసీపీలో ఉన్నప్పుడు కూడా ఎప్పుడు ఇటువంటి దుర్మార్గ పనులను ప్రోత్సహించలేదన్నారు. సీఎం చంద్రబాబు పవన్ కళ్యాణ్ లోకేష్ లతోపాటు పలువురు ముఖ్య నేతలను మహిళలను కించపరిచే విధంగా సోషల్ మీడియాలో దారుణంగా దూషించిన అనిల్ కుమార్ ఆయా నేతల, పార్టీల కార్యకర్తల దృష్టి మరల్చేందుకే ఇటువంటి వ్యాఖ్యలు చేసి ఉంటాడన్నారు. తాను ఏనాడు బోరుగడ్డ అనిల్ ముఖం కూడా చూడలేదని అటువంటి వ్యక్తితో నా పేరు చెప్పించారంటే వైసీపీ నాయకులు, బోరుగడ్డ అనిల్ ఆడుతున్న మైండ్ గేమ్‌లో భాగమై ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

నరసరావుపేటలో... కొలిక్కిరాని వివాదం

◆ 50 శాతం వాటా ఇవ్వాల్సిందేనని పట్టు
◆ బాటిల్‌కు అదనంగా రూ. 10 వసూలు

నరసరావుపేట, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : నరసరావుపేట తెలుగుదేశం పార్టీలో నెలకొన్న మద్యం షాపుల వివాదం ఇంకా ఒక కొలిక్కి రాలేదు. 50 శాతం షాపుల్లో వాటాలు కోరుతున్న టీడీపీ నేతలు వ్యాపారులు షాపులు ప్రారంభిస్తున్నా మిన్నకున్నారు. నరసరావుపేట పట్టణంలో 7 షాపులకుగాను మూడు షాపులు మాత్రమే ప్రారంభించారు. షాపుల్లో వాటాల కోసం పార్టీ శ్రేణులు నుంచి వసూలు చేసిన మొత్తాలను తిరిగి ఇచ్చేందుకు సదరు నేతలు సిద్ధమైనట్టు ప్రచారం. రెండు రోజుల్లో షాపులు వ్యవహారం ఒక కొలిక్కి వస్తుందని అప్పటి వరకు వేచి చూద్దామని డబ్బు వెనక్కు తిసుకోలేదని డబ్బు చెల్లించిన వ్యక్తులు తెలిపారు. ఒక మద్యం షాపులో 5 శాతం వాటా రూ. 7.50 లక్షలుగా నిర్ణయించి పార్టీ శ్రేణుల నుంచి డబ్బు వసూలు చేసినట్టు చెబుతున్నారు. టీడీపీలోని ఒక వర్గం ఒక షాపు, మరో వర్గం రెండు షాపులను పట్టణంలో ప్రారంభించారు. ఇంకా నాలుగు షాపులను ప్రారంభించాల్సి ఉంది. టీడీపీలో మద్యం షాపుల రచ్చ ఇంకా సమసిపోలేదన్న వాదన వినిపిస్తోంది. అయితే కొందరు నేతలు ఇరు వర్గాలో చర్చలు జరిపినట్టు తెలిసింది. నియోజకవర్గంలో అన్ని షాపులు ప్రారంభించిన తర్వాత వాటాల సంగతి చర్చిద్దామని కొందరు పార్టీలోని పెద్దలు ఇరువర్గాలతో చర్చలు జరిపిన నేపథ్యంలోనే పట్టణంలో మూడు షాపులు ప్రారంభమయ్యాయని చెబుతున్నారు.

జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో బాటిల్‌కు రూ 10 నుంచి రూ 20 కి అదనంగా షాపుల నిర్వాహకులు వసూలు చేశారు. ధరలు తగ్గుతాయని ఆశపడ్డ మందుబాబులు పాత ధరలకే మద్యం విక్రయిస్తుండటంతో వారు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. షాపుల కోసం అధిక సంఖ్యలో దరఖాస్తులు దాఖలు చేసిన వ్యాపారులు అదనపు ధరలకు మద్యం విక్రయించకపోతే తమకు గిట్టుబాటు కాదన్న వాదన వినిపిస్తున్నారు. గ్రామల్లో మద్యం బెల్టు షాపులకు గిరాకి పెరిగింది. వ్యాపారులు ఎవరికి పట్టు ఉన్న గ్రామంలో వారు మద్యం బెల్టు షాపులు నిర్వహించేందుకు ఏర్పాటు చేసుకుంటున్నారు. రెండు మూడు రోజుల్లో గ్రామాల్లో బెల్టు షానులు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేస్తామని వ్యాపారులే బహిరంగంగా చెబుతున్నారు. పట్టణాల్లో కూడా బంకుల్లో కూడా బెల్టు షాపులు వెలవనున్నాయి.

ఆధ్యాత్మిక చింతన ప్రతి ఒక్కరికీ ఉండాలి

ఎమ్మెల్యే కొండయ్య

వేటపాలెం(చీరాల), అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి) : ప్రతి ఒక్కరికీ ఆధ్యాత్మిక చింతన అవసరమని ఎమ్మెల్యే ఎం.ఎం కొండయ్య చెప్పారు. మండల పరిధిలోని ఊటుకూరిసుబ్బయ్యపాలెంలో శుక్రవారం జరిగిన అమ్మవారి పొంగళ్ల కార్యక్రమంలో ప్రత్యేక పూజల్లో ఆయన మాట్లాడుతూ గ్రామస్థులు సంఘటితంగా ఉంటూ గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని చెప్పారు. కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైద్య సహాయానికి విరాళం

చీరాలటౌన్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : కిడ్నీ సమస్యతో బాధపడుతున్న చీరాలకు చెందిన ఊటుకూరి ఆంజనేయులు కుటుంబానికి ఎస్‌వీఎస్ ఎస్‌జేఆర్ ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు ఆర్థిక సాయం అందజేశారు. ఆంజనేయులు సీజనల్ వ్యాపారంతో కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. అనుకోని రీతిలో ఆరోగ్యం దెబ్బతినడంతో గుంటూరులోని ఓ ప్రయివేట్ వైద్యశాలలో చికిత్స తీసుకుంటున్నారు. రూ.3 లక్షలకు పైగా చికిత్సకు అవసరం ఉండటంతో ఆర్థిక పరిస్థితిని గుర్తించిన సంఘ ప్రతినిధులు కొంత సాయం అందించారు. కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు చేబ్రోలు బాలాజీరావు, సెక్రటరీ వేణుగోపాల్, అరవపల్లి మాణిక్యరావు, కృష్ణ, రామారావు, కౌన్సిలర్ గుంటూరు ప్రభాకరరావు, బాంబే సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి నిధులతో రోడ్ల నిర్మాణ పనులు

పంగులూరు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం నిధులతో గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు ఎంపీడీవో కె.స్వరూపారాణి చెప్పారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొండమంజులూరు, కోటపాడు, జనకవరం, అరికట్లవారిపాలెంలలో శుక్రవారం సీసీ రోడ్లు, గోకులాల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. పీఆర్ ఏఈ హనుమంతరావు, ఏపీవో సంతోషం, హౌసింగ్ ఏఈ కిషోర్‌కుమార్, ఈఓఆర్డీ. కె.సుమంత్, నేతలు చింతల సహదేవుడు, బత్తుల వెంకటరావు, గుర్రం ఆదిశేఖర్, తలపనేని రాంబాబు, శింగరకొండ, మాగులూరి రమేష్, ఉన్నం రవిబాబు, ఈసీ మురళి, కార్యదర్శులు బి.రాంబాబు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి

సింగరాయకొండ, అక్టోబరు 18 : రైలు కింద పడి గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందాడు. ఈ ఘటన పాతసింగరాయకొండ పంచాయతీ పరిధిలోని చిల్లా కాలువ సమీపంలో శుక్రవారం చోటుచేసుకుంది. మృతుడి వయసు 25 నుంచి 30 సంవత్సరాలు ఉంటుందని, 5.7 అడుగల ఎత్తు ఉన్నాడని రైల్వే పోలీసులు తెలిపారు. శవపరీక్ష నిమిత్తం మృతదేహాన్ని ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. జీఆర్పీ ఎస్సై టి.అరుణకుమారి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మోటారు సైకిల్ ఢీకొని పాదచారికి గాయాలు

టంగుటూరు, అక్టోబరు 18 : మోటారు సైకిల్ ఢీకొని పాదచారికి గాయాలయ్యాయి. ఈ ఘటన స్థానిక జాతీయ రహదారిలోని బాపూజీకాలనీ వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. అందిన సమాచారం మేరకు.. సింగరాయకొండకు చెందిన బా పట్ల శివకుమార్ ఆర్టీసీ బస్సు ఎక్కి బాపూజీ కాలనీ సమీపంలోని పెట్రోలు బంకు వద్ద దిగాడు. నడుచుకుంటూ వెళ్తున్న ఆయన్ను ఎదురుగా రాంగ్ రూట్‌లో వచ్చిన ద్విచక్రవాహనదారుడు ఢీకొట్టాడు. దీంతో శివకుమార్ ఎడమకాలికి గాయమైంది. సంఘటనా స్థలానికి చేరుకున్న ఎస్సై క్షతగాత్రుడిని ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

సర్దుబాటు చార్జీలను రద్దు చేయాలి

టంగుటూరు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : విద్యుత్ సర్దుబాటు చార్జీలను ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని సీపీఎం నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక విద్యుత్ శాఖ టౌన్ కార్యాలయం వద్ద వారు శుక్రవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు టి.రాము, వి.మోజెస్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్న సమయంలో ప్రభుత్వం విద్యుత్ చార్జీల భారం మోపడం తగదన్నారు. ఇలాంటి ప్రజావ్యతిరేక విధానాలకు స్వస్తి చెప్పకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు.

ఊరే వృద్ధాశ్రమం


- ఉద్యోగాల కోసం పిల్లలు వలస
- అక్కడ ఇమడలేక.. ఇక్కడ ఉండలేక
- గ్రామాల్లో ఒంటరిగా పండుటాకులు

గుంటూరు సిటీ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): మా పిల్లలు బాగా చదువుకోవాలి.. మంచి ఉద్యోగం సాధించాలి.. విదేశాల్లో స్థిరపడాలి. మంచి స్థాయిలో ఉండాలి. ఇవీ పిల్లల విషయంలో తల్లిదండ్రుల కలలు. ఆశలు. ఆ కలలు సాకారం అయ్యాక అమ్మానాన్నల పరిస్థితి ఏమిటి. పిల్లలు బాగా చదువుకుని విదేశాలకు వెళ్తున్నారు బాగానే ఉంది. మరి ఊర్లో ఉంటున్న అమ్మానాన్నలు ఏమవుతున్నారు. ఎటూ వెళ్లలేక.. ఒంటరిగా ఉండలేక.. అందనంత ఎత్తుకు ఎదుగుతున్న పిల్లలను అందుకోలేక.. పిల్లలు వెళ్లిన దారుల వెంట వెళ్లలేక.. ఉన్న ఊరులో వారి కోసం ఏళ్లుగా ఎదురు చూస్తూ ఉసూరుమంటున్నారు. అటువంటి తల్లిదండ్రులు ఎక్కువ మంది ఉన్న ఒక గ్రామమే గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలంలోని అన్నవరం. ఇక్కడ అన్నిటికీ సమృద్ధే.. ఊరిలో ఉన్న అమ్మానాన్నలకు అన్నీ ఉన్నాయి. ఒక్క పిల్లల సాంగత్యం తప్ప. ఈ ఊరిని చూశాక.. ఒంటరిగా ఉన్న పెద్ద వాళ్ళ కథలు.. గాధలు విన్నాక.. పిల్లలు పెద్ద వాళ్లు కావాలని కోరుకోవాలి కానీ మరీ అందనంత దూరం వెళ్లాలని మాత్రం కాదని అర్థమవుతోంది. ఇది ఒక్క అన్నవరం గ్రామంలో మాత్రమే కాదు. పరిశీలిస్తే ఉమ్మడి గుంటూరు జిల్లాలోని చాలా గ్రామాల్లో ఇదే పరిస్థితి కనిపిస్తోంది. అన్నవరంలో సుమారు 450 కుటుంబాలు ఉంటాయి. ఇంటికి ఒకరిద్దరు అమెరికా, హైదరాబాద్, బెంగళూరు తదితర ప్రాంతాల్లో ఉద్యోగాల్లో స్థిరపడ్డారు. పిల్లలు రెక్కలొచ్చిన పక్షుల్లా వెళ్ళిపోతే వృద్ధ తల్లిదండ్రులు ఒంటరిగా మిగిలిపోయారు. వారికి తినడానికి.. ఉండడానికి కొదవ లేదు. ఏదైనా ఇబ్బంది వచ్చినప్పుడే అవస్థలు. ఆప్యాయంగా పలకరించే వాళ్లు లేరన్న దిగులు. అన్ని ఇళ్లలో ఇదే పరిస్థితి.

పాపం పండుటాకులు..

అన్నవరంలో ఓ వృద్ధ జంట దుస్థితి గురించి ఓ యువకుడు అనుభవం..

నా బాల్య మిత్రుడు అమెరికాలో పెద్ద డాక్టర్. అంతులేని సంపద. పొద్దస్తమానం ఫోన్ చెయ్యడు. రెండు నెలలకు ఒకసారి అదీ అర్ధరాత్రి ఫోన్ చేసి అన్నవరంలో ఉన్న అమ్మా, నాన్న దగ్గరికి వెళ్లి రమ్మంటాడు. నేనూ వాడు పెదనందిపాడు స్కూల్లో పదో తరగతి వరకు కలిసి చదువుకున్నాం. ఇద్దరం మంచి మార్కులతో పాసైనా నా చదువు ముందుకు సాగలేదు. నాన్న చేతి కింద ఉండి వ్యవసాయం చేయాల్సి వచ్చింది. వాడేమో డాక్టర్ అయ్యాడు. వాడ్ని అమెరికా పంపడం వాళ్ల నాన్న కల. అది నెరవేరింది. కానీ వాళ్ళకి వీడు ఒక్కడే కావడం వల్ల ఒక వయస్సు వచ్చేటప్పటికీ ఇబ్బందులు మొదలయ్యాయి. తల్లి తండ్రులకు బీపీ, షుగరు, గుండెజబ్బులు. తరాలు తిన్నా తరగని ఆస్తులున్నాయి. కానీ ఏమీ లాభం. లేచినా, లేవకపోయినా ఆప్యాయంగా పలకరించే వాళ్లు లేరు. చుట్టాలు, బంధువులు ఉన్నారు. అయితే వారు రోజుల తరబడి అంటిపెట్టుకుని ఉండలేరుగా. అయినా ఎందరున్నా ఏమి లాభం. కడుపున పుట్టిన బిడ్డ పక్కన ఉంటే ఆ లెక్కే వేరు. అలా అని వీళ్లు అక్కడికి వెళ్లలేరు. పోనీ వాడు ఇక్కడికి రావాలన్నా కుదరదు. అందుకే నాకు వారిని చూసి వచ్చే పనిని పురమాయిస్తుంటాడు. ఆ పెద్దాయనికి(డాక్టర్ తండ్రి) పాలతాలికలు అంటే చాలా ఇష్టం. పెద్దమ్మకి బూందీ అంటే మక్కువ. కానీ చేసుకునే ఓపిక వారికి లేదు. పెద్దాయన చిన్న ముక్కాల పీట తెచ్చి వేస్తే పెద్దమ్మ దాని మీద కూర్చుని ఇద్దరికీ రెండు మెతుకులు వండుతుంది. నేను వెళ్ళేటప్పుడు వారికి ఇష్టమైన వాటిని ఇంట్లో చేయించి తీసుకువెళ్తే ఎంత ఇష్టంగా తింటారో. ఊర్లో వాళ్లందరికీ నా గురించి ఎంత గొప్పగా చెప్పుకుంటారు. దేవుడిచ్చిన కొడుకంటారు.



ఒంటరి బతుకు

నేను ట్రాక్టర్ డ్రైవర్‌గా పనిచేశా. భార్య, కుమార్తె ఉన్నారు. భార్య నాతో లేదు. ఉన్న కుమార్తెకు వివాహం చేశా. పెళ్లి కాక ముందే పిల్ల మీద మనకి హక్కు. పెళ్లి అయితే వాళ్ల జీవితం వాళ్లది. ఒంటరిగా ఒక్కడినే వండుకుంటా. మనవళ్లు అప్పుడప్పుడు వచ్చి పోతుంటారు.అప్పుడే ఒంటరి బతుకు అలవాటైంది. దేవుడు ఉంచిన వరకు ఇలా ఉండటమే.

- గద్దె సింగయ్య, అన్నవరం

పిల్లల దగ్గర ఉండలేం

మా పిల్లలు టౌన్‌లో ఉంటారు. మేము మాత్రమే ఇక్కడ ఉంటాము. వాళ్ళ దగ్గర ఉండలేము. సొంత ఊరు అయితే పొద్దు పోతుంది. పట్టణంలో అలా కాదు. పిల్లలు మమ్మల్ని బాగా చూసుకుంటారు. వాళ్లే వచ్చి చూసి పోతారు. వయస్సు అయిపోయాక అన్నీ కావాలంటే దక్కవు మరి.

- పి ఎర్రయ్య, అన్నవరం

చనిపోయానా దిక్కులేదు..

గ్రామంలో ఇటీవల ఓ మధ్య వయస్కురాలు అనారోగ్యంతో మృతి చెందారు. ఆమె పిల్లలు అమెరికాలోనే ఉన్నారు. వాళ్ళ రావడానికి కుదరకలేదు. దీంతో దూరపు బంధువులే దహన సంస్కారాలు పూర్తి చేశారు. ఇది జరిగాక ఇంటి నట్టిపెట్టుకుని ఉన్న పెద్దలకు దిగులు మొదలైంది. అయినా ఏం చేస్తారు.. పిల్లలు సంపాదన కోసం బయటకు వెళ్లక తప్పదు.

పండుగా.. పబ్బం..

దసరా పండుగకు కొందరు గ్రామానికి వచ్చారు. పెద్దల్లో సంబరం. అయితే ఆ ఉత్సాహం కొద్దిరోజులే. వచ్చేంత వరకు రావడంపై ధ్యాస.. వెళ్లేంత వరకు వెళ్లడం మీద ధ్యాస. గడిపింది కొద్ది గంటలే అయినా సంవత్సరానికి సరిపడా జ్ఞాపకాలు. విదేశాల్లో ఉన్న వాళ్ళు మాత్రం రాలేక పోయారు. కుదిరితే సంక్రాంతి వస్తామని చెప్పారు. ఇంకేముంది ఇక్కడున్న అమ్మా నాన్న కి అప్పుడే పండుగ.

ఉద్యోగం ఇక్కడ.. ఉండేది విదేశాలలో..

రెండేళ్లుగా విధులకు డుమ్మా..

ఒంగోలులో 11 మందిప్లానింగ్ సెక్రటరీలపై చర్యలకు రంగం సిద్ధం

డీటీసీపీకి సరెండ్ చేసిన కమిషనరు వెంకటేశ్వరరావు

ఒంగోలు, కార్పొరేషన్, అక్టోబరు 17 (ఆంధ్రజ్యోతి): సచివాలయల ఉద్యోగాల నియామకాల్లో భాగంగా టౌన్‌ప్లానింగ్ సెక్రటరీలుగా ఎంపికైన పలువురు రెండేళ్లపాటు విధుల్లో కొనసాగారు. అయితే ఆ తర్వాత పర్మినెంట్ చేస్తూ గత ప్రభుత్వం ఉత్వర్వులు జారీచేయడంతో ఇక ఉద్యోగాలకు ఢోకా లేదని భావించిన వారు తెలివిగా వ్యవహరించారు. దీర్ఘకాలిక సెలవులు పెట్టుకుని సాఫ్ట్‌వేర్ కంపెనీలలో పనిచేస్తున్నట్లు తెలిసింది. ఇదిలా ఉంచితే కొందరు హైదరాబాద్, చెన్నై, బెంగళూరులో ఉద్యోగాలు చేస్తుండగా మరికొందరు నిబంధనలకు విరుద్ధంగా ఉద్యోగులుగా, ఉన్నత చదువుల కోసం విదేశాలకు వెళ్ళినట్లు తెలిసింది. వాస్తవానికి ఇతర దేశాలకు వెళ్లాలంటే ప్రభుత్వం అనుమతి తీసుకోవాల్సి ఉంది. అంతేకాకుండా ఎన్ని రోజులు సెలవు పెడుతున్నారు. ఏ కారణాలతో విదేశాలకు వెళుతున్నారు అనే వివరాలను ప్రభుత్వానికి విన్నవించుకోవాలి. ఆ తర్వాత ప్రభుత్వ అనుమతితో వారు జీతం నష్టపోవడానికి ఇష్టపడి వెళ్లాల్సి ఉంది. అయితే ఒంగోలు కార్పొరేషన్‌లో అందుకు విరుద్ధంగా వ్యవహారం నడిచింది. గతంలో ఇక్కడ పనిచేసి బదిలీపై వెళ్లిన కమిషనర్ తన సొంత నిర్ణయాలతో ఇష్టారాజ్యంగా సెలవులు మంజూరు చేయడంతో ప్లానింగ్ సెక్రటరీలు పత్తా లేకుండా పోయారు. దీంతో ఒకవైపు ఇక్కడ కార్యాలయ విధులకు ఇబ్బంది తలెత్తుతుండగా, మరోవైపు ఉద్యోగులు లేక, ఉన్నవారు రాక ఖాళీలు చూపించుకునే పరిస్థితి లేదు. గత రెండేళ్లుగా ఇక్కడ ఇదే పరిస్థితి ఉన్నట్లు సమాచారం.

డీటీసీపీకి సరెండర్ చేసిన కమిషనరు

ఒంగోలు నగర కమిషనరుగా విచ్చేసిన డాక్టర్ కే.వెంకటేశ్వరరావు కార్యాలయ అడ్మినిస్ట్రేషన్, సచివాలయ ఉద్యోగుల పనితీరుపై దృష్టిసారించడంతో విషయం వెలుగులోకి వచ్చింది. సుమారు 11మంది ప్లానింగ్ సెక్రటరీలు రెండేళ్లుగా విధులకు డుమ్మా కొట్టి ఇతర ప్రైవేటు ఉద్యోగాలలో కొనసాగుతున్నట్లు గుర్తించారు. దీంతో వారు ప్రస్తుతం ఎక్కడెక్కడ పనిచేస్తున్నారు. ఎన్ని రోజుల నుంచి సెలవులో ఉన్నారు. ఏ నిబంధనల మేరకు వారు ఇతర ఉద్యోగాల్లో కొనసాగుతున్నారో పరిశీలించారు. దీంతో శాఖాపరమైన చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం సెలవుపై వెళ్లి ఇతర ఉద్యోగాలలో ఉన్నవారిని రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ టౌన్ అండ్ కంట్రీ ప్లానింగ్‌కు సరెండర్ చేయడంతో ఇప్పటివరకు వేర్వేరు ప్రాంతాల్లో ఉన్నవారు ఒక్కొక్కరుగా పరుగులు పెడుతున్నారు. ఉన్న ఉద్యోగం పోతుందని భావించిన వారు తమను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరుతూ డీటీసీపీ అధికారులను ప్రసన్నం చేసుకునే పనిలో ఉన్నట్లు సమాచారం.

ఇదిలాఉండగా, ఒంగోలు సచివాలయాల్లో ఉండకుండా ఫీల్డు పేరుతో కార్యాలయానికి డుమ్మాకొడుతున్న వారిపైనా కమిషనరు ప్రత్యేక దృష్టిసారించారు. తప్పనిసరిగా మూవ్‌మెంట్ రిజిస్టర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించినా, పౌరసేవలపై అలసత్వం చేసిన చర్యలు తప్పవని ఇతర సెక్రటరీలను ఆదేశించారు.

సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చర్యలు

ఈనెల 21 నుంచి ఇంటింటి ఫీవర్ సర్వే

అన్నివైద్యశాలలో అందుబాటులో ఉన్నమందులు

పీహెచ్‌సీల్లోనే డెంగ్యూ, మలేరియా రక్తపరీక్షలు

ఒంగోలు కలెక్టరేట్, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి) : జిల్లాలో విస్తారంగా కురిసిన వర్షాలతో ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక దృష్టిసారించింది. ప్రభుత్వ ఆదేశాలతో జిల్లావ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు, జిల్లాస్థాయి హాస్పటల్స్‌లో ప్రజలకు అన్ని రకాల టెస్టులు (రక్త పరీక్షలు) చేసే విధంగా ఏర్పాట్లు చేశారు. గత వారంరోజుల నుంచి విస్తారంగా కురుస్తున్న వర్షాలతో దోమల బెడద పెరగడంతోపాటు తాగునీరు కలుషితమయ్యే అవకాశం ఉంది. ఈ నేపథ్యంలో ప్రజలు వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు వైద్యాధికారులు ముందస్తు చర్యలు చేపట్టారు. ఇప్పటికే ఒక విడత జిల్లాలో ఫివర్ సర్వే నిర్వహించిన వైద్యశాఖ అధికారులు, ఈనెల 21 నుంచి మరో విడత ఇంటింటి ఫీవర్ సర్వే చేసేందుకు శ్రీకారం చుట్టారు. ఇప్పటికే సీజనల్ వ్యాధుల బారిన పడి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. అయితే తాజాగా కురిసిన వర్షాలతో వ్యాధులు మరింత పెరిగే అవకాశం ఉంది. దీంతో అధికారులు ముందస్తు చర్యలు చేపడుతున్నారు.

సమన్వయంతో ముందుకు

డెంగ్యూ బారిన పడినవారికి ప్లేట్‌లెట్స్ పడిపోకుండా సత్వర వైద్య సేవలు అందించేందుకు ఏర్పాట్లు చేశారు మరోవైపు ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా క్షేత్రస్థాయి సిబ్బందికి దిశానిర్దేశం చేస్తున్నారు. గ్రామాల్లో వర్షపు నీరు నిల్వ ఉంటే దోమల ఉత్పత్తి పెరగకుండా అవసరమైన చర్యలను సంబంధిత శాఖల సమన్వయంతో చేపట్టే విధంగా అప్రమత్తం అయ్యారు. వర్షాలకు నీరు కలుషితం కాకుండా టెస్టులు చేసి అవసరమైతే నీటిని క్లోరినేషన్ చేసి ప్రజలు వ్యాధుల బారిన పడకుండా చర్యలు చేపట్టారు. ఇప్పటికే సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని క్షేత్ర స్థాయి వైద్యశాఖ అధికారులకు అవగాహన కల్పించారు. నీరు నిల్వ ప్రాంతాల్లో లార్వాలతో పాటు బ్లీచింగ్, ఫాంగింగ్ చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నారు.

అన్ని ఆస్పత్రులలో రక్తపరీక్షలు

ప్రధానంగా మలేరియా, డెంగ్యూ వ్యాధిబారిన పడకుండా ఉండేందుకు పీహెచ్‌సీల పరిధిలోనే రక్తపరీక్షలు నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అందుకు అవసరమైన మెటీరియల్‌ను కూడా అందుబాటులోకి తీసుకు వచ్చారు. ప్రజానీకం జ్వరం వచ్చిన వెంటనే సమీపంలోని పీహెచ్‌సీల్లో చూపించుకోనే విధంగా గ్రామస్థాయిలో అవగాహన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. జ్వరం వస్తే ఆర్‌ఎంపీలు, పీఎంపీల వద్దకు కాకుండా నేరుగా పీహెచ్‌సీలకు వెళ్లి చూపించుకునే విధంగా చర్యలు చేపట్టారు. ఫీవర్ సర్వే ద్వారా జ్వరం బారిన పడిన బాధితులను గుర్తించి వారికి సత్వరమే వైద్యచికిత్స అందించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. మలేరియా వ్యాధికి అవసరమైన మందులను కూడా వైద్యశాలలో అందుబాటులో ఉంచారు. రక్త పరీక్షల్లో డెంగ్యూ ఉన్నట్లు గుర్తిస్తే అటువంటి వారికి మెరుగైన వైద్యచికిత్స అందించేందుకు జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించే విధంగా చర్యలు తీసుకుంటున్నారు. జిల్లా వైద్యశాలలో డెంగ్యూను పూర్తిస్థాయిలో నిర్ధారించేందుకు ఎలీషా టెస్టు(రక్త పరీక్ష) చేస్తారు. అందుకు అవసరమైన కిట్లను సిద్ధం చేశారు.



వైద్యశాలల్లోనే అన్నిరకాల వైద్య పరీక్షలు

డాక్టర్ సురేష్‌కుమార్, ఇన్‌చార్జ్ డీఎంహెచ్‌ఓ

జిల్లాలో వ్యాధుల బారిన పడిన ప్రజలకు సత్వరమే పీహెచ్‌సీల్లో వైద్యపరీక్షలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకున్నాం. ఇప్పటికే ఒక విడత ఫీవర్ సర్వే నిర్వహించారు. ఈ సర్వే ద్వారా జ్వరపీడితులను గుర్తించి వైద్యసేవలు అందించే విధంగా చర్యలు తీసుకున్నారు. వర్షాలు తగ్గినందున ఈనెల 21 నుంచి మరో సారి ఇంటింటి ఫీవర్ సర్వే నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం. ఈ సర్వేలో జ్వరం బారిన పడిన వారు ఉంటే గుర్తించి సత్వరమే వైద్యం అందించేందుకు చర్యలు తీసుకుంటాం. ప్రజలు ఎవరైనా అనారోగ్యానికి గురైతే వెంటనే ప్రభుత్వ వైద్యశాలలో రక్తపరీక్షలు చేయించుకొని అవసరమైన చికిత్సలను పొందాలి.

స్వచ్ఛందంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోండి



దుకాణదారులతో మాట్లాడుతున్న ఎస్ఐ సురేష్

ఇంకొల్లు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : ఇంకొల్లులో వ్యాపారులు స్వచ్ఛందంగా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఎస్ఐ సురేష్ చెప్పారు. ఇంకొల్లు ప్రధానకూడలిలో శుక్రవారం రాత్రి సీసీ కెమెరాలు వలన ప్రయోజనాలు వాటి ఉపయోగాలపై వ్యాపారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నూతనంగా రోటరీక్లబ్ సహకారంతో నిర్మించిన పోలీసుకంట్రోల్ రూంలో ఆధునిక సీసీలను ఏర్పాటు చేసి స్టేషన్‌కు అనుసంధానించామన్నారు.

గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం



శంకుస్థాపనలో కూటమి నాయకులు, అధికారులు

పర్చూరు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): గ్రామాల అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రజా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి పెద్దపూడి విజయ్ కుమార్ చెప్పారు. శాసన సభ్యులు ఏలూరి సాంబశివరావు పిలుపు మేరకు పల్లె పండుగలో భాగంగా శుక్రవారం రూ.కోటి వ్యయంతో పర్చూరులో తలపెట్టిన ఆయా కాలనీలలో సీసీ రోడ్డు నిర్మాణాలకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా జనసేన పార్టీ సెంట్రల్ జోన్ ఎలక్షన్ కన్వీనర్, చీరాల నియోజకవర్గ సమన్వయకర్త ఆలా అనిల్ కుమార్ హాజరయ్యారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో ప్రద్యుమ్నకుమార్, ఈవోఆర్డీ కొసనా సత్యనారాయణ, మండల జేఈ శ్రీనివాసరావు, మండల పార్టీ అధ్యక్షులు షేక్ షంషుద్దీన్, పట్టణ పార్టీ అధ్యక్షులు అగ్నిగుండాల వెంకటకృష్ణారావు, సర్పంచ్ మల్లా అంజమ్మ, నాయకులు కఠారి సురేంద్రబాబు, కోడూరి శేషబ్రహ్మచారి, తంగెళ్ల మల్లికార్జునరావు, ఆకుల మధుబాబు, మామిడిపాక హరిప్రసాద్, తేజ, అబ్రహం, తులసి అప్పారావు పాల్గొన్నారు.

పల్లెపండుగతో అభివృద్ధి



రోడ్ల పనులకు భూమిపూజ చేస్తున్న నాయకులు

ఇంకొల్లు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వం ప్రవేశపెట్టిన పల్లె పండుగ ప్రధాన లక్ష్యం గ్రామాలను అభివృద్ధి చేయడమేనని టీడీపీ మండల అధ్యక్షుడు నాయుడు హనుమంతరావు చెప్పారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సూచనల మేరకు మండలంలోని గంగవరంభీమవరం గ్రామాలలో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

మెరుగైన వైద్యసేవలు అందించాలి

- కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశం



రోగులతో మాట్లాడుతున్న కలెక్టర్ అన్సారియా

ఒంగోలు కలెక్టరేట్, అక్టోబరు 18 (ఆంధ్ర జ్యోతి): ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు వైద్యాధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశించారు. స్థానిక మాతా శిశు వైద్యశాలను కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. ఆస్పత్రిలోని ఓపీ రిజిస్ట్రేషన్ విధానంతోపాటు రిజిస్టర్లను కూడా పరిశీలించారు. జనరల్ ఓపీ వార్డును, ఎన్టీఆర్ వైద్య సేవల కౌంటర్, ఆపరేషన్ థియేటర్, కాన్పుల వార్డుతో పాటు పలు విభాగాలను పరిశీలించారు. అక్కడ రోగులకు అందిస్తున్న వైద్య సేవలు, సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్‌ను పరిశీలించారు.

యూనివర్సిటీని సందర్శించిన కలెక్టర్

స్థానిక ఆంధ్రకేసరి యూనివర్సిటీని కలెక్టర్ సందర్శించారు. వీసీ డీవీఆర్ మూర్తి, రిజిస్ట్రార్ బి.హరిబాబు, ప్రిన్సిపాల్ జి. రాజమోహన్‌రావులు కలెక్టర్‌కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వివిధ సెక్షన్ల అధిపతులు, అధ్యాపకులతో కలెక్టర్ ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వీసీ మూర్తి, రిజిస్ట్రార్ హరిబాబులు పలు అంశాలను కలెక్టర్ దృష్టికి తెచ్చారు. యూనివర్శిటీ నిర్వహణ కోసం ప్రభుత్వం కేటాయించిన పేర్నమిట్ట ప్రాంగణంలో పనులు పూర్తి కాకపోవడంతో ప్రస్తుతానికి పెళ్లూరు కాలనీలోని పాత భవనాలను వినియోగించుకుంటూ తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరైతే ఆ పనులు సకాలంలో పూర్తవుతాయని కలెక్టర్ దృష్టికి తెచ్చారు.

ప్రవర్తనే గీటురాయి

ప్రజలు దానిని గమనిస్తారు

మద్యం, ఇసుక జోలికి వెళ్లకండి

టీడీపీ ఎమ్మెల్యేలకు అధినేత ఉద్బోధ

ఒంగోలు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి): 'మన ప్రవర్తనే భవిష్యత్‌లో సక్సెస్‌కు గీటురాయి. ప్రజలు అన్నింటిని గమనిస్తారు. ఆ విషయాన్ని పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలు గుర్తించి మసలుకోవాలి. ఫీల్ గుడ్ ఫ్యాక్టర్ అనేది లేకపోతే మనల్ని ప్రజలు విశ్వసించరు. అందుకు త వైసీపీ పాలన తీరే నిదర్శనం' అని టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉద్బోధించారు. మంగళగిరిలోని టీడీపీ రాష్ట్ర కార్యాలయంలో రాష్ట్రంలోని టీడీపీకి చెందిన ఎంపీలు, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జీలతో శుక్రవారం ముఖ్యమంత్రి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో 125 రోజులు టీడీపీ కూటమి ప్రభుత్వ పనితీరు, వివిధవర్గాల ప్రజల కోసం అమలు చేసిన పథకాలు, కొత్తగా ప్రభుత్వం చేపట్టిన విధానాలను, అలాగే సాధించిన విజయాలను వివరించి వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. అదేసమయంలో గత ప్రభుత్వం ఇసుక, మద్యంలో దోపిడీ చేయగా పలు మార్పులతో ప్రజలకు అనువుగా ఉండేట్లు కొత్త పాలసీలు తెచ్చామన్నారు. గత వైసీపీ వాళ్ల వలే మన వాళ్లు ఎవ్వరూ వాటి జోలికి వెళ్లరాదన్నారు.

ఆరోపణలు వచ్చే వాటి జోలికి వెళ్లవద్దు

వారసత్వంగా మద్యం వ్యాపారంలో ఉన్నటువంటి వారు ఒకే కానీ ఇప్పుడు ఆ రంగంలోకి ఎవరు వెళ్లినా మీకే కాక ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుందని హెచ్చరించారు. దానిని గుర్తించి మసలుకోవాలని సూచించారు. ఫీల్‌గుడ్ ఫ్యాక్టర్‌ను ప్రజల్లో కల్పించకపోతే వారు మనల్ని విశ్వసించరని అందుకు మన ప్రవర్తనే కారణం అవుతుందన్నారు. మన ప్రవర్తనే మన భవిష్యత్‌కు గీటురాయని, దీర్ఘకాలం రాజకీయాల్లో ఉండే వారు దానిని గమనించుకోవాలన్నారు. వైసీపీ పాలనలో వారు బరితెగించారు కనుకనే నోట్ల కట్టలను వారు పరిచినా ప్రజలు మనవైపు నిలిచారన్న విషయాన్ని గుర్తించి, విమర్శలు, ఆరోపణలు వచ్చే పనుల జోలికి వెళ్లరాదన్నారు. సమావేశానికి జిల్లా నుంచి మంత్రి డాక్టర్ స్వామి, ఎంపీ మాగుంటతో పాటు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్దన్, బీఎన్ విజయకుమార్, ఉగ్రనరసింహారెడ్డి, కందుల నారాయణరెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌చార్జీలు గుడూరి ఎరిక్షన్‌బాబు, డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తదితరులు హాజరయ్యారు.



సమావేశంలో జిల్లా నేతలు

నేర వార్తలు

రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయురాలు మృతి


ధనలక్ష్మి(ఫైల్)

అద్దంకి, అక్టోబరు18, (ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో ఉపాధ్యాయురాలు మునగాల ధనలక్ష్మి(41) మృతి చెందారు. కొరిశపాడు మండలం పి.గుడిపాడుకు చెందిన కొత్తమాసు నాగేశ్వరరావు పారాచూట్ కొబ్బరినూనె డిస్ట్రిబ్యూటర్‌గా అద్దంకిలోని ఎస్‌బీఐ(మెయిన్) బ్యాంక్ రోడ్డులో నివాసం ఉంటున్నారు. ఆయన భార్య ధనలక్ష్మి పల్నాడు జిల్లా వినుకొండ రూరల్ మండలం గోగనకొండలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలుగా పనిచేస్తుంది. శుక్రవారం ఉదయం మరో ఉపాధ్యాయుడితో కలిసి మోటార్‌సైకిల్‌పై పాఠశాలకు వెళ్తుండగా బాపట్ల-పల్నాడు జిల్లాల సరిహద్దులో గొర్రెపాడు, నాగులవరం మధ్య ఎదురుగా బస్సు రావటంతో మోటార్‌సైకిల్ పక్కకు తిప్పటంతో రోడ్డు మార్జిన్‌లో ఉన్న గోతులోకి పోయింది. మోటార్‌సైకిల్ వెనుక కూర్చొన్న ధనలక్ష్మి గతుకుల దెబ్బకు రోడ్డుపై పడి తీవ్ర గాయాలయ్యాయి. చికిత్సకు తరలించేలోపే మృతి చెందారు. ధనలక్ష్మి మృతదేహాన్ని అద్దంకిలోని స్వగృహానికి తీసుకొచ్చారు. ధనలక్ష్మికి భర్త, ఆరేళ్ల కుమారుడు ఉన్నారు. ఆమె మృతి పట్ల పలువురు ఉపాధ్యాయ సంఘాల నేతలు సంతాపం తెలిపారు.

పురుగు మందు తాగి యువకుడు ఆత్మహత్య


యువకుడు నాగరాజు

బల్లికురవ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : మద్యానికి బానిసగా మారి పురుగు మందు తాగి వైదన గ్రామానికి చెందిన శెట్టి నాగరాజు(35) శుక్రవారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల కథనం మేరకు.. వైదన గ్రామానికి చెందిన శెట్టి నాగరాజు తరచూ మద్యం సేవించి కుటుంబ సభ్యులతో గొడవలు పడుతున్నాడు. దీంతో జీవితంపై విరక్తి చెంది పురుగు మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడ్డాడు. వెంటనే వారి బంధువులు అద్దంకి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రథమ చికిత్స చేయించారు. మెరుగైన వైద్యం కోసం ఒంగోలుకు జీజీహెచ్‌కు తరలిచంగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య రామాంజమ్మ ఫిర్యాదు మేరకు ఏఎస్‌ఐ బండి శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడికి ఇరువురు పిల్లలు ఉన్నారు.

గాయపడిన సువార్త గాయకుడు మృతి

చీరాలటౌన్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో వేటపాలెం - చీరాల జాతీయ రహదారిలో గాయపడిన సువార్త గాయకుడు గరికపాటి బాబురావు(30) విజయవాడలో చికిత్స పొందుతూ శుక్రవారం అర్ధరాత్రి కన్నుమూశారు. చినగంజాంలో ఏసుక్రీస్తు కూటములకు వెళ్లి తిరిగి ఈనెల 15న స్వగ్రామం వెళుతున్న బాబురావు జాతీయ రహదారిలో రోడ్డు పక్కన ద్విచక్ర వాహనం నిలిపి ఫోన్ మాట్లాడుతుండగా కోళ్ల డస్ట్‌తో వెళుతున్న గుర్తుతెలియని ఆటో వేగంగా ఢీకొంది. అప్పటి నుంచి చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచాడు. మృతుడు గుంటూరు దగ్గర గరికపాడు వాసి. ఇతనికి భార్య ఇద్దరు సంతానం ఉన్నారు.

కళాకారుడు రమణ మృతి

మార్టూరు, అక్టోబరు18 (ఆంధ్రజ్యోతి) : జూనియర్ ఎన్‌టీఆర్‌గా, రంగస్థల కళాకారునిగా మార్టూరు ప్రాంతంలో సుపరిచితులైన రామిచెట్టి వెంకటరమణ(65)శుక్రవారం వేకువజామున గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రిలో మృతిచెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. గురువారం అర్ధరాత్రి నేతాజీనగర్‌లోని ఇంటి సమీపంలో గడ్డిమందు తాగి అపస్మారకస్థితిలో ఉండటంతో స్థానికులు గుర్తించి, 108 వాహనంలో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. మృతుని భార్య పద్మ ఫిర్యాదు మేరకు మృతదేహానికి గుంటూరులో పోస్టుమార్టం నిర్వహించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్‌ఐ మహమ్మద్ బాషా తెలిపారు.

కొండమంజులూరులో జూదరుల అరెస్ట్

వంగులూరు, ఆంధ్రజ్యోతి, అక్టోబరు 18 : మండలంలోని కొండమంజులూరు గ్రామంలో పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేసి నలుగురు జూదరులను అదుపులోకి తీసుకున్నారు. శుక్రవారం రేణంగివరం పోలీసులు కొండమంజులూరు రైతు సేవా కేంద్రం సమీపంలో పేకాట ఆడుతున్న జూదరులను అదుపులోకి తీసుకుని వారి వద్ద 830 రూపాయల నగదు స్వాధీనం చేసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వారిని కోర్టుకు హాజరుపరచనున్నట్లు ఎస్‌ఐ వినోద్‌కుమార్ తెలిపారు.

ఇళ్ల మధ్యలో మద్యం దుకాణం వద్దు

చీరాలటౌన్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : చీరాల మండలం వాడరేవులో ఇళ్ల మధ్యలో మద్యం దుకాణం వద్దంటూ గ్రామస్థులు నిరసన చేపట్టారు. లైసెన్సీలు నూతన షాపును సాధించుకున్న నేపథ్యంలో గ్రామస్థులు ఆందోళనకు దిగారు. తాత్కాలికంగా దుకాణాన్ని నిలిపివేశారు.

అమ్మో.. ఆ రోడ్డా...





పర్చూరు నుంచి ఇంకొల్లు వెళ్లే(పాత మద్రాస్ రోడ్డు)లో ప్రయాణమంటే ప్రమాదాలను కొని తెచ్చుకున్నట్లే.! ఎక్కడ చూసినా గుంతలే గుంతలు. ప్రస్తుతం వర్షపు నీటితో కాలువలను తలపించే విధంగా రోడ్డు తయారైంది. గత పాలకులు ఏమాత్రం పట్టించుకోకపోవడంతో ప్రస్తుత వర్షాలకు రోడ్డు మరింత అధ్వానంగా మారింది. పర్చూరు నుంచి ఇంకొల్లు మధ్య వంకాయలపాడు, దగ్గుబాడు గ్రామాల వద్ద పరిస్థితి మరీ దయనీయంగా ఉంది. నిత్యం వందల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగించే ప్రధాన రోడ్డు కనీసం మరమ్మతులకు కూడా నోచుకోకపోవటంపై వాహనదారులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. -పర్చూరు

సెంటర్ లైటింగ్.. నిర్వహణ చీటింగ్



అద్దంకి పట్టణ పరిధిలో ఉన్న నామ్ రోడ్డులో సెంటర్ లైటింగ్ నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. నల్లవాగు వద్ద నుంచి శింగరకొండ 99 అడుగుల విగ్రహం వరకు సెంటర్ లైటింగ్ వ్యవస్థ ఉంది. దీని నిర్వహణ కొంతభాగం నామ్ రోడ్డు నిర్వహణ సంస్థ, మరి కొంత భాగం అద్దంకి మున్సిపాలిటీ చూసుకుంటుంది. లైట్ల మరమ్మతుల విషయంలో ఎవరి దారి వారిదే. దీంతో ఆ రోడ్డు తరచూ చీకటిమయంగా మారుతుంది. పట్టణ పరిధిలో వాహనచోదకులు ఇబ్బంది పడటంతో పాటు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

- అద్దంకి

గ్రామాల అభివృద్ధికి కృషి

అంబడిపూడిలో పల్లె పండుగ వారోత్సవాలలో మంత్రి రవికుమార్

బల్లికురవ, అక్టోబరు 18, (ఆంధ్రజ్యోతి) : గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ చెప్పారు. శుక్రవారం మండలంలోని అంబడిపూడి గ్రామంలో పల్లె పండుగ వారోత్సవాల కార్యక్రమం సందర్భంగా నూతనంగా చేపడుతున్న మురుగుకాలువల నిర్మాణానికి మంత్రి రవి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటైన 125 రోజుల్లో గ్రామాల్లో ప్రజలు రోడ్లు లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించి రాష్ట్ర వ్యాప్తంగా రూ.4500 కోట్లతో సీసీ రోడ్లు, సైడు కాలువల నిర్మాణ పనులు చేయిస్తోందన్నారు. గతంలో మాదిరి కాకుండా పనులు చేసిన వెంటనే బిల్లులు చెల్లించేలా వారం వారం చెల్లింపుల కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అమలు చేస్తున్నారని చెప్పారు. అర్హత కలిగిన వృద్ధులకు వెంటనే పింఛన్లు మంజూరు చేయిస్తామన్నారు. అనంతరం పలువురికి సీఎం రీలిఫ్ ఫండ్ చెక్కులను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కుసుమకుమారి, ఎంపీపీ శ్రీలక్ష్మి, సర్పంచ్ షైలా కుసుమకుమారి, టీడీపీ నేతలు మలినేని గోవిందరావు, మందలపు సుధాకర్, దద్దాల అంజయ్య, బొట్లగుంట వేణుబాబు, పీఆర్ ఏఈ మాధవ్, విద్యుత్ శాఖ ఈఈ మస్తాన్‌రావు పాల్గొన్నారు.


సీఎం రిలీఫ్ ఫండ్ చెక్‌ను అందజేస్తున్న మంత్రి గొట్టిపాటి

ఎరువులు అధిక ధరలకు అమ్మకుండా కట్టడి చేయండి

రైతుల నుంచి ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో ఎరువులు అధిక ధరలకు అమ్మకుండా వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీలతో కట్టడి చేయాలని మంత్రి రవికుమార్ ఆదేశించారు. అంబడిపూడి గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పలువురు రైతులు ఎరువుల విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఆయన వెంటనే ఏవో కుమారిని పిలిచి రైతు సేవా కేంద్రాలలో ఎరువులు అందుబాటులో ఉంచాలన్నారు. అలానే ప్రైవేట్ డీలర్లు ఎంఆర్‌పీ కంటే అధిక ధరకు అమ్మకాలు చేస్తే వారి దుకాణాలను సీజ్ చేయాలని ఆదేశించారు. గత వైసీపీ ప్రభుత్వం తమ గృహాలకు బిల్లులు చెల్లించకుండా అడ్డుకుందని మంత్రికి తెలపగా వెంటనే ఆయన గృహనిర్మాణ శాఖ అధికార్లను 2014 నుంచి 2019 కాలంలో గృహాలకు సంబంధించిన పెండింగ్ బిల్లులు నివేదికను తయారు చేసి పంపాలన్నారు.

రెండు అండర్ పాస్‌లలో విద్యుత్ సౌకర్యం ఏర్పాటు


కరెంటు బల్బులు ఏర్పాటుచేస్తున్న సిబ్బంది

మార్టూరు, అక్టోబరు18 (ఆంధ్రజ్యోతి): ఎట్టకేలకు మార్టూరు సెంటరులో ఉన్న రెండు చిన్న అండర్ పాస్‌లలో శుక్రవారం గ్రామ పంచాయతీ సిబ్బంది విద్యుత్ సౌకర్యాన్ని ఏర్పాటుచేశారు. గతంలో మార్టూరులో నాగరాజుపల్లి సెంటరు, గన్నవరం రోడ్ వద్ద అండర్‌పాస్‌లను ఏర్పాటు చేసినప్పటికీ హైవే అధికారులు వాటిలో విద్యుత్ సౌకర్యాన్ని ఏర్పాటు చేయలేదు. రాత్రి సమయాలలో వాటిలో నుంచి వెళ్లే ప్రయాణికులు ముఖ్యంగా మహిళలు, పిల్లలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో పంచాయతీ అధికారి తన్నీరు శ్రీనివాసరావు రెండు అండరు పాస్‌లలో విద్యుత్ సౌకర్యం, బల్బులను ఏర్పాటుచేయించారు.

గండి పూడ్చుకున్న గ్రామస్థులు


గ్రామస్థులు పూడ్చిన గండి

ఇంకొల్లు, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : నాలుగు రోజులుగా కురిసిన వర్షాలకు పాతమద్రాసు రోడ్డులో దుద్దుకూరు వద్ద నేలచప్టాపై నీరు ప్రవహించడంతో గండి పడింది. నాలుగు రోజులుగా రాకపోకలు కూడా నిలిచిపోయాయి. శుక్రవారం ఆ గ్రామస్థులు కొంతమంది పూనుకొని రెండు మూడు ట్రాక్టర్లతో చప్టా పక్కన పడిన గండిని పూడ్చుకున్నారు. తాత్కాలికంగా రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేసుకున్నారు. అధికారులు వెంటనే స్పందించి శాశ్వత పరిష్కార దిశగా చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుకుంటున్నారు.

29న అద్దంకిలో మెగా జాబ్ మేళా


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న అధికారులు, టీడీపీ నేతలు

అద్దంకి, అక్టోబరు16(ఆంధ్రజ్యోతి): యువతకు ఉద్యోగ కల్పనే ధ్యేయంగా ఈ నెల 29వ తేదీ అద్దంకిలో మెగా జాబ్ మేళా జరుగుతుందని అసిస్ట్ సంస్థ సెక్రటరీ కృష్ణ చెప్పారు. విద్యుత్‌శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ సహకారంతో అసిస్ట్, నిపుణ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో పట్టణంలోని ఆర్‌అండ్‌బీ బంగ్లాలో జరిగే జాబ్‌మేళా పోస్టర్లను శుక్రవారం స్థానిక బంగ్లాలో వారు ఆవిష్కరించారు. 25 కంపెనీలు పాల్గొనే జాబ్ మేళాలో 1000 మందికి పైగా ఉద్యోగాలకు ఎంపిక జరుగుతుంది. పదినుంచి పీజీ వరకు చదువుకున్న యువతీ యువకులు అర్హులు అని కృష్ణ చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవీంద్ర, ఎంపీడీవో శింగయ్య, టీడీపీ నేతలు నాగినేని రామకృష్ణ, చిన్ని శ్రీనివాసరావు, కుందారపు రామారావు, కాకాని అశోక్, అనిల్ పాల్గొన్నారు.

ప్రజలకు తక్కువ ధరకు శుద్ధిజలం


ఆర్వో ప్లాంట్ ను ప్రారంభిస్తున్న మున్సిపల్ మేనేజర్ శ్రీదేవి

అద్దంకి, అక్టోబరు18 (ఆంధ్రజ్యోతి): అద్దంకి పట్టణ ప్రజలకు 2 రూపాయలకే 20 లీటర్ల శుద్ధిజలం అందించటమే ధ్యేయంగా ఆర్వో ప్లాంట్ ప్రారంభించినట్లు మున్సిపల్ మేనేజర్ శ్రీదేవి చెప్పారు. అద్దంకి పట్టణంలోని 8వ వార్డు పరిధిలో ఎన్‌టీఆర్ సుజల స్రవంతి పథకం ద్వారా ప్లాంట్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు చిన్ని శ్రీనివాసరావు, దొప్పలపూడి ప్రసాద్, నర్రా సుబ్బయ్య, బిళ్లపాటి రామాంజనేయులు, నర్రా శివకృష్ణ, బోడెంపూడి రామయ్య, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు అద్దంకిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

అద్దంకి, అక్టోబరు 18, (ఆంధ్రజ్యోతి) : అద్దంకి పట్టణంలోని నార్త్ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల దృష్ట్యా శనివారం ఉదయం 9 నుంచి 12 గంటలకు వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని టౌన్ ఏఈ ఎస్ శ్రీనివాసరావు కోరారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

జాబ్ మేళాలో 32 మంది ఉద్యోగాలకు ఎంపిక

అద్దంకిటౌన్, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ఎన్‌టీఆర్ మెమోరియల్ డిగ్రీ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో శుక్రవారం జాబ్ మేళా నిర్వహించారు. ఈ మేళాకు జోయాలూకాస్, టాటా కాపిటల్, హెటెరోడ్రగ్స్, అరబిందో ఫార్మసీ కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. మొత్తం 67 మంది అభ్యర్థులు హాజరుకాగా వారిలో 32 మంది ఆయా కంపెనీలకు ఎంపికయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ ఎంవీ రత్తయ్య, కరెస్పాండెంట్ ఎంఎ రత్తయ్య, బాపట్ల జిల్లా ప్లేస్‌మెంట్ అధికారి శ్రీనివాస్, కెమిస్ట్రీ లెక్చరర్ ఏడుకొండలు, స్కిల్ హబ్ కాలేజీ కోఆర్డినేటర్ గోపినాథ్, వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

పంట బీమా ప్రయోజనాలు రైతులందరికీ అందాలి

మార్టూరు, అక్టోబరు18(ఆంధ్రజ్యోతి) : రైతులందరికీ పంటల బీమా ప్రయోజనాలు అందించేందుకు అవసరమైన సాంకేతిక పరిజ్ఞానంపై వ్యవసాయ అధికారులు, రైతు సేవ కేంద్రం సిబ్బంది అవగాహన పెంచుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి వై రామకృష్ణ చెప్పారు. శుక్రవారం మార్టూరులో వ్యవసాయ మార్కెట్ యార్డులో పంటల బీమా, పంట కోత ప్రయోగాలు, రబీ పంటల యాజమాన్యంతోపాటు సాంకేతిక పరిజ్ఞానంపై పర్చూరు, మార్టూరు, అద్దంకి సబ్ డివిజన్‌పరిధిలోని వ్యవసాయ అధికారులకు, రైతు సేవ సిబ్బందికి అవగాహన కల్పించారు. జిల్లా వనరుల కేంద్రం బాపట్ల సహాయ వ్యవసాయ సంచాలకులు రత్నకుమారి, ఏరువాక కేంద్రం బాపట్ల కోఆర్డినేటరు డాక్టరు బాలమురళీధర్ నాయక్, శాస్త్రవేత్త డాక్టరు కామాక్షి, సహాయ వ్యవసాయ సంచాలకులు కేవీ శ్రీనివాసరావు, ఎన్ మోహనరావు, ధనరాజ్, వ్యవసాయ అధికారులు వీ కిరణ్‌కుమార్, కే వెంకటకృష్ణకుమారి, సుబ్బారెడ్డి, వేణుగోపాల్, మీరమ్మ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ అధికారి రామకృష్ణ, పక్కన ఇతర అధికారులు

అన్నదాన సత్రం అధ్యక్షుడిగా పొన్నపల్లి

అద్దంకి, అక్టోబరు18, (ఆంధ్రజ్యోతి) : శింగరకొండ విశ్వబ్రాహ్మణ అన్నదాన సత్రం నూతన కార్యవర్గం ఎన్నిక శుక్రవారమిక్కడ జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షుడుగా పొన్నపల్లి బ్రహ్మానందం, ప్రధాన కార్యదర్శిగా చింతలపూడి వీరయ్య ఆచారి, కోశాధికారిగా దేవరకొండ నాగేశ్వరరావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో చెన్నుపల్లి కోటిలింగాచారి, గోళ్లపాటి వెంకటాచారి, చేబ్రోలు రవీంద్రాచారి, ఆళ్లగడ్డ వీరసుందరాచారి, తక్కెళ్లపాటి నాగేశ్వరరావు, ముప్పవరం బ్రహ్మం, కొండముది రమేష్, ముత్తలూరు హరిబాబు పాల్గొన్నారు.


పాలక మండలి సమావేశంలో నేతలు

రైల్వే ఉద్యోగుల కుటుంబాలపై ప్రత్యేక శ్రద్ధ


పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

చీరాలటౌన్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : రైల్వే ఉద్యోగుల కుటుంబాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టామని, వారి ఆరోగ్య పరంగా కూడా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఒంగోలు రైల్వే హాస్పిటల్ అడిషనల్ చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ రమణారావు చెప్పారు. శుక్రవారం చీరాల రైల్వేస్టేషన్ సముదాయంలో ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులకు, రిటైర్డ్ ఉద్యోగులకు హార్ట్, ఆర్థో, డెంటల్ పరీక్షలు నిర్వహించారు. రైల్వే కన్సల్టెంట్ హాస్పిటల్స్ ఒంగోలు ఆస్టర్ రమేష్, గూడూరు హరిప్రియ డెంటల్ హాస్పిటల్స్ వారు సంయుక్తంగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్లు దివి విదేహ, భారతి, ఆంజనేయులు, కిరణ్, గౌరీ శంకర్, నరేష్, సురేష్ పాల్గొన్నారు.

మునగాకు పొడి ఆరోగ్యానికి ఎంతో మేలు

యద్దనపూడి, అక్టోబరు18 (ఆంధ్రజ్యోతి): మునగాకు పొడి ఆరోగ్యానికి ఎంతో మేలు అని సూపర్‌వైజర్ సుజాత చెప్పారు. యద్దనపూడి మండలం యనమదల ఎస్సీ కాలనీలో అంగనవాడీ కేంద్రంలో శుక్రవారం తల్లుల సమావేశం ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు సౌభాగ్యం, సుబ్బలక్ష్మి,హేమలత, వర్కరు మౌనిక పాల్గొన్నారు.

చీరాల 12వ వార్డులో...

చీరాలటౌన్ : మునగాకు వినియోగం వలన రోగనిరోధక శక్తి పెరుగుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కుముద్వతి చెప్పారు. పట్టణ పరిధిలోని 12వా వార్డు గట్టువారివీధిలోని అంగన్వాడీ కేంద్రంలో పోషణ వేడుకలు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం సునీత, అంగన్వాడీ కార్యకర్త జ్యోతి, ఆశా వర్కర్ రాధగ్రేస్ పాల్గొన్నారు.

భరద్వాజకు నివాళులు

మార్టూరు, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి) : జ్ఞానపీఠ అవార్డు గ్రహీత రావూరి భరద్వాజ వర్ధంతి సందర్భంగా శుక్రవారం స్థానిక అమ్మ ఆశ్రమంలో ఆయనకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు మచ్చా అనంతాచారి, పూసపాటి సాంబశివరావు, మచ్చా వెంకటేశ్వరాచారి, కొండిపర్తి వినయ్, గుంటుపల్లి చందు పాల్గొన్నారు.

22 నుంచి గ్రామసభలు

పర్చూరు, అక్టోబరు 18 : గతంలో భూముల రీసర్వే జరిగిన రైతులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి గ్రామసభలు నిర్వహించనున్నట్లు డీటీ బ్రహ్మయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 22 నుంచి 25వ తేదీ వరకు దేవరపల్లి, అడుసుమల్లి, గర్నెపూడి, గొల్లపూడి గ్రామాల్లో రెవెన్యూ గ్రామసభలు నిర్వహించి రైతుల వద్ద నుంచి అర్జీలు స్వీకరిస్తామన్నారు.

గారపాటి మంజులదేవికు డాక్టరేట్


డాక్టరేట్ అందుకుంటున్న మంజులాదేవి

చీరాలటౌన్, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : స్థానిక సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాల అర్థశాస్త్ర అధ్యాపకురాలు గారపాటి మంజులాదేవిని డాక్టరేట్ దక్కింది. మత్స్యకారుల జీవనశైలి అంశంపై విశేషంగా పరిశోధన చేసిన అధ్యాపకురాలికి శుక్రవారం సంబంధిత అధికారులు డాక్టరేట్‌ను అందజేశారు. ఈనేపథ్యంలో కళాశాల ప్రిన్సిపల్ పుష్పరాజు, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అభినందించారు.

పుర ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి


చైర్మన్, వైస్‌చైర్మన్‌లను సన్మానిస్తున్న అధికారులు

చీరాల, అక్టోబరు 18(ఆంధ్రజ్యోతి) : మున్సిపల్ పరిధిలో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్‌బాబులు చెప్పారు. శుక్రవారం బదిలీపై చీరాల మున్సిపాలిటీలో డీఈగా రఘురాం, ఏఈగా బాబర్‌లు బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌లను మర్యాదపూర్వకంగా కలసి సన్మానించారు. కార్యక్రమంలో ఏఈ కట్టా రవి తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల కట్టడికి ప్రజలు సహకరించాలి


మాట్లాడుతున్న జిల్లా చైల్డ్ ప్రొడక్షన్ అధికారి శ్రీప్రియ

బల్లికురవ, అక్టోబరు 18 (ఆంధ్రజ్యోతి) : బాల్య వివాహాల కట్టడికి ప్రజలంతా సహకరించాలని బాపట్ల జిల్లా చైల్డ్ ప్రొడెక్షన్ అధికారి శ్రీప్రియ చెప్పారు. శుక్రవారం మండల బాల్య వివాహ నిరోధక కమిటీ సమావేశాలు బల్లికురవ, కొణిదెన ఉన్నత పాఠశాలల్లో జరిగాయి. సదస్సులో ఎంఈవో రమేష్, ఉషారాణి, సులోచన, ప్రధానోపాధ్యాయులు హనుమంతురావు, వెంకటేశ్వరరావు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు విజయనిర్మల, మీరాబీ పాల్గొన్నారు.